LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,260 | పేజీలు -12 | గురువారం - 15 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

'ఓట్ చోరీ'పై పోరు: ఇండియా కూటమి నేతలకు రాహుల్ గాంధీ టీ విందు

- 'డెమోక్రసీ మార్చ్', సుప్రీం పిటిషన్ తర్వాత కీలక సమావేశం
- 'ఓట్ల దొంగతనం'పై ఉమ్మడి పోరాటానికి వ్యూహరచన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా ప్రధాన డిమాండ్
- ఎన్నికల జాబితాలో అవకతవకలపై నిరసన ఉద్ధృతం



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'ఇండియా' కూటమి పోరాటాన్ని మరోస్థాయికి తీసుకెళ్తున్నారు. సోమవారం 'డెమోక్రసీ మార్చ్' పేరిట భారీ ప్రదర్శన, సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విపక్షాలు, మిగతా 2లో

సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి

- దేశంలో తొలిసారిగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'బ్లూమ్ బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్' సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.
- ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోందని చెప్పారు



దేశంలో తొలిసారిగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'బ్లూమ్ బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్' సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోందని చెప్పారు. ఈ వేదికను ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను అభినందిస్తూ.. మిగతా 2లో

ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?



- మార్కెట్లను దెబ్బతీశారు.. ప్రజల జీవనం అస్తవ్యస్తం చేశారు
- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ

ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణిచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. మిగతా 2లో

- సింగరేణి కార్మికులకు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్
- 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం
- సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- సింగరేణి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు.
- పెండింగ్‌లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు.
- కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'నెహ్రూ కాలనీల' పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు.

త్వరలో సింగరేణి కార్మికులకు శుభవార్త

15 రోజుల్లో కారుణ్య నియామకాలు'.



సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్నాయని కొన్ని అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న 300 కారుణ్య నియామకాలు 15 రోజుల్లో పూర్తి చేస్తామని అలాగే అలియాస్ పేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని తెలిపారు. ఇవాళ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రజాభవన్ లో మీడియాతో ఆయన మాట్లడారు. ఇక నుంచి సింగరేణి కార్మికులకు మెడికల్ ఇన్ వాలిడేషన్ ఆయా ఏరియా ఆసుపత్రిలోనే మిగతా 2లో

మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర



- కొత్త పార్టీ ఏర్పాటుపై స్పష్టత ఇచ్చిన విజయసాయిరెడ్డి
- దసరా నాటికి పేరు, జెండా, ఎజెండా సిద్ధమవుతాయని ప్రకటన
- రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటే తన లక్ష్యమన్న విజయసాయి
- గత ఎన్నికల తర్వాత వైసీపీకి దూరమైన విజయసాయి

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన రాజకీయ భవిష్యత్‌పై మరో ప్రకటన చేశారు. ఆయన త్వరలోనే పార్టీ పెట్టబోతుండడం తెలిసిందే. అందుకు తగిన సన్నాహాలు జోరుగా సాగుతున్నాయని వెల్లడించారు. రాజకీయాల్లో తనది బాల్ థాకరే (శివసేన వ్యవస్థాపకుడు) వంటి పాత్రేనని, అధికారం యువతరానిదే (జెన్-జీ) అని తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "పార్టీ పేరు, జెండా, ఎజెండా ఈ పవిత్ర దసరా మిగతా 2లో

వైఎస్ జగన్‌తో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ల భేటీ

వైఎస్ జగన్‌ను కలిసిన కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు

- వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు.
- జిల్లాల వారీగా వైఎస్ జగన్.. ముఖాముఖి నిర్వహిస్తున్నారు.
- తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివానంలో కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం అందించారు.



వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. జిల్లాల వారీగా వైఎస్ జగన్.. ముఖాముఖి నిర్వహిస్తున్నారు. మిగతా 2లో

ఏజెన్సీ కానిస్టేబుల్ పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



ఫారెస్ట్ గ్రౌండ్‌లోనే ఇల్లందు దసరా వేడుకలు

గత నోటిఫికేషన్లలో అమలు చేసి..

ఇప్పుడు ఎందుకు ఇవ్వరు?

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీలో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మిగతా 2లో

ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం

గ్రామీణాభివృద్ధికి రహదారుల బలోపేతం కీలకం

- ఆత్మకూరులో రూ. 8.91 కోట్లతో నాలుగు లేన్స్ రహదారి అభివృద్ధి
- వీర్లగుడిపాడు వంతెన నిర్మాణానికి చర్యలు వేగవంతం
- రహదారికి వాయుపుత్ర మార్గ్ గా నామకరణం
- నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.



నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆత్మకూరులో నూతన బైపాస్ రోడ్డును వర్చువల్‌గా పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మిగతా 2లో

బీసీల రక్షణ కోసం త్వరలో కొత్త చట్టం



- బీసీలకు రక్షణ కల్పించేందుకు త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- బీసీల రాజకీయ, ఆర్థిక, విద్య సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

బీసీలకు రక్షణ కల్పించేందుకు త్వరలో బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు భూగర్భ గనులు, మిగతా 2లో

చంద్రబాబుతో సమావేశం.. తమిళనాడుకు నీటి విడుదలపై విజయ్ కీలక విజ్ఞప్తి

- వికాస్ మర్మత్‌పై క్రిమినల్ కేసు.. నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను ఆదేశించిన ఏపీ సీఎం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు.
- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు.
- తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు.
- ఈ సంవత్సరం చెన్నైకి 4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది.
- ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు.
- విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
- ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే 'గోదావరి-కావేరి నదుల అనుసంధానం' ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది

కనకదుర్గమ్మను దర్శించుకున్న తమిళనాడు సీఎం విజయ్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ అయ్యారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత ఆయన నేరుగా సీఎం చంద్రబాబును కలిశారు. తెలుగు గంగ నీటి విడుదల అంశంపై చర్చించారు. ఈ సంవత్సరం చెన్నైకి మిగతా 2లో

చంద్రబాబు అండతోనే అధికారుల బరితెగింపు



- తాజాగా 'కుదా' పీడీ వ్యవహారమే ఒక ఉదాహరణ
- తాగి తందనాలాడుతూ పోలీసులపైనే దాడులా!
- బెంగళూరులో ఐఏఎస్ వికాస్ మర్మత్ అనైతిక ప్రవర్తన
- ఆయన్ను కాపాడేందుకు చంద్రబాబు ప్రయత్నం

తాడేపల్లి: చంద్రబాబునాయుడి అండదండలు ఉన్నాయన్న ధీమాతోనే రాష్ట్రంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో పాటు కేంద్ర సర్వీసుల అధికారులు సైతం అవినీతి, అరాచకాలకు పాల్పడుతూ పక్క రాష్ట్రాల్లో కూడా బరి తెగిస్తున్నారని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. సాక్షాత్తు సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం మిగతా 2లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి రంగిశెట్టి
www.localguidenews.com

‘ఓట్ చోరీ’పై పోరు: ఇండియా కూటమి నేతలకు రాహుల్ గాంధీ టీ విందు

మంగళవారం కీలక సమావేశం నిర్వహిస్తున్నాయి. రాహుల్ గాంధీ తన నివాసంలో ఇండియా కూటమి ఎంపీలు, పౌర సమాజ సభ్యులు, విద్యార్థి సంఘాల నేతలకు టీ విందు ఏర్పాటు చేశారు.మంగళవారం సాయంత్రం 4 గంటలకు న్యూఢిల్లీలోని 5, సునేహ్రీ బాగ్ రోడ్‌లోని తన నివాసానికి రావాల్సిందిగా రాహుల్ గాంధీ స్వయంగా నేతలను ఆహ్వానించారు. ఇండియా కూటమి నేతల సంయుక్త ప్రెస్ కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత ఈ టీ విందు సమావేశం జరగనుంది. ‘ఓట్ల దొంగతనం’ (ఓట్ చోరీ) ఆరోపణలపై ఉమ్మడి నిరసన వ్యూహాన్ని ఖరారు చేయడం, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేయడం వంటి అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం.అంతకుముందు సోమవారం, ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ‘మార్చ్ ఫర్ డెమోక్రసీ’ జరిగింది. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, డి.రాజా, సుప్రియా సూలే వంటి అగ్రనేతలు హాజరైన ఈ ర్యాలీని పోలీసులు భగవాన్ దాస్ రోడ్ వద్ద బారికేడ్లతో అడ్డుకున్నారు. అనంతరం నేతలు సుప్రీంకోర్టుకు వెళ్లి, ఎన్నికల కమిషన్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలపై పిటిషన్ దాఖలు చేశారు.అయితే, ఈ అంశం సబ్ జుడీస్ (కోర్టు విచారణలో వుండడం) కావడంతో నేతలతో సమావేశమయ్యేందుకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిరాకరించారు. ఈ నేపథ్యంలో, ఎస్ఐఆర్‌లో జరిగిన అవకతవకలపై తమ పోరాటాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని విపక్ష కూటమి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టీ సమావేశం భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయనుంది.

సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి

సదస్సు నిర్వహణకు సరైన సమయం, సరైన స్థలాన్ని ఎంచుకున్నారని అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారతదేశాన్ని ఈ సందర్భంగా ఆయన ‘మదర్ ఆఫ్ డెమోక్రసీ’ అని అభివర్ణించారు.సాంకేతిక పరిజ్ఞానం, డేటా, నూతన ఆవిష్కరణలు కేవలం కొద్దిమంది వర్గాలకే పరిమితం కాకూడదని ప్రధాని స్పష్టం చేశారు. డిజిటల్ విప్లవం లక్షలాది మంది సామాన్యులకు కొత్త అవకాశాలను కల్పించాలని ఆకాంక్షించారు. ‘సాంకేతికత కేవలం సౌకర్యం కాదు.. ఇక్కడి నుంచే ఎనర్జీ సాధికారత అనే నూతన ఆలోచన పుట్టింది. విద్యుత్తును అందరికీ అందుబాటులోకి తేవడమే కాకుండా దాన్ని ప్రజలు ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నారనేది ఇక్కడ అత్యంత ముఖ్యం’ అని వివరించారు.దేశంలో లభిస్తున్న చవకైన మొబైల్ డేటా కారణంగా చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా డిజిటల్ లెర్నింగ్ సులభంగా అందుబాటులోకి వచ్చిందని మోదీ తెలిపారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సామాన్యుడికి విద్య, వైద్యం, సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని స్పష్టం చేశారు.ప్రభుత్వాల పాత్రపై మోదీ స్పందిస్తూ..‘ప్రభుత్వానికి అధికారం ఉన్నప్పటికీ పౌరులను వ్యవస్థపై ఆధారపడేలా చేయడం దాని ఉద్దేశం కాకూడదు. ప్రజలను స్వయం సమర్థులుగా, శక్తివంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం’ అని పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో సాధించిన ఆర్థిక ప్రోత్సాహకాల వల్ల ఏకంగా 25 కోట్ల (250 మిలియన్ల) మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని గణాంకాలతో వివరించారు.భారత్ చేపడుతున్న ఆర్థిక, పాలనా సంస్కరణలు వేగంగా ముందుకుసాగుతున్నాయని.. ‘భారత సంస్కరణల ఎక్స్‌ప్రెస్ శరవేగంగా దూసుకెళ్తోంది. ఈ సంస్కరణలు ఏదో ఒత్తిడి వల్లనో, బలవంతం వల్లనో చేపట్టినవి కావు.. ఇవి అపార నమ్మకంతో సాగుతున్నాయి’ అని తెలిపారు. ‘మేము ఎవరి పురోగతినో అడ్డుకొని లేదా ఇతరుల ఖర్చుపై ఎదగడం లేదు; ప్రపంచ శ్రేయస్సు, సమష్టి ప్రగతి కోసమే భారత్ కృషి చేస్తోంది’ అని స్పష్టం చేశారు.

ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?

తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు. దేశంలో అరాచకం సృష్టించేందుకు, రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీతో పాటు కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వారం రోజులుగా ఢిల్లీలో నిరసనల పేరిట వీరంతా కలిసి చేస్తున్న డ్రామాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యం పేరుతో పరమ అసహ్యంగా వ్యవహరిస్తూ, దేశ ప్రతిష్టను మంటగలిపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, అజిత్ దోబల్, ఆర్ఎస్ఎస్ చీఫ్‌లను టార్గెట్ చేస్తూ ప్రతిపక్షాలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నాయని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ సర్కార్‌ను కూలదోయడమే తమ లక్ష్యమని చెప్పడంలో తప్పు లేదేని, కానీ దానికోసం నైతిక విలువలను వదిలిపెట్టి రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టుల నేతృత్వంలోని ఈ ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా తీర్పులు రాలేదనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దెదిగాలని అనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా కమ్యూనిస్టుల పాత్రను ఎత్తిచూపుతూ.. దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ఇలాంటి ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతిన్నదని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దసరా, దీపావళి, నవరాత్రుల సీజన్ సమయంలో చిన్న చిన్న దుకాణదారులు పండుగ వస్తువులు కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ఉద్దేశపూర్వకంగా, కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల రోజువారీ జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారని, విదేశీ శక్తులతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను భగ్నం చేసే ప్రయత్నం చేస్తున్నారనీ ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు.

మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ ఠాకరే పాత్ర

పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయి" అని వెల్లడించారు. తాను పార్టీ పెట్టవద్దని కోరుకునే వారు చేస్తున్న చౌకబారు ప్రచారాలకు విలువివ్వాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటుగానే తన పార్టీ ఆవిర్భవిస్తుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో మెరికల్లాంటి కొత్త నాయకత్వాన్ని తయారు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. “మరోసారి చెపుతున్నా... అధికారం జెన్-జీది, నాది బాల్ ఠాకరే పాత్ర” అని తన పోస్టులో వివరించారు.గత సార్వత్రిక ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి వైసీపీకి దూరమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేసి, కొంతకాలం వ్యవసాయంపై దృష్టి సారించారు. ఆయన వేరే పార్టీలో చేరతారంటూ ప్రచారం జరిగినా, వాటన్నింటినీ తోసిపుచ్చుతూ సొంతంగా పార్టీ పెట్టడానికే మొగ్గు చూపారు. తాజా పోస్టుతో విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో తన తదుపరి అడుగులను ఖరారు చేసినట్టయింది

బీసీల రక్షణ కోసం త్వరలో కొత్త చట్టం

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీసీల రాజకీయ, ఆర్థిక, విద్య సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆనాడు అన్న ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే.. వాటిని నేడు సీఎం చంద్రబాబు నాయుడు 34 శాతానికి పెంచారని వివరించారు.కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 40 శాతానికిపైగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తుందని వివరించారు. వైసీపీ పాలనలో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి కుదించారని మండిపడ్డారు. దీంతో 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సర్వే నిర్వహించిందని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోతే రూ.12,500 కోట్ల ఆర్థిక సంఘం నిధులు కోల్పోయే ప్రమాదం ఉందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కల్లు గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయింపులు చేసినట్లు గుర్తు చేశారు. చేనేత కార్మికులకు నేతన్నల సేవలో.. పథకం ద్వారా ఏటా రూ.25 వేల సాయంతోపాటు వారి మగ్గాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు జీవో నంబర్ 217 రద్దు చేశామని తెలిపారు. వారి సంక్షేమం కోసం మత్స్యకారుల సేవలో పథకాన్ని అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ పాలనలో బీసీ నాయకత్వాన్ని అణచివేసే ప్రయత్నాలు జరిగాయని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు.

చంద్రబాబు అండతోనే అధికారుల బరితెగింపు

వహిస్తున్న ‘కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ’ (కుడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా పని చేస్తున్న ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ బెంగళూరులోని పబ్‌లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ, విచారణకు వచ్చిన పోలీసులు, కస్టమర్లపై దాడికి దిగడమే ఈ ప్రభుత్వ అరాచక పాలనకు ప్రత్యక్ష నిదర్శనమని ఆయన మండిపడ్డారు. తన దోపిడీ కోసం అధికారులను, కార్యకర్తలను విచ్చలవిడిగా వదిలేసిన చంద్రబాబు.. చివరకు అలాంటి సంఘవిద్రోహ ప్రవర్తన కలిగిన అధికారులను కాపాడేందుకు స్వయంగా రంగంలోకి దిగడం దుర్మార్గమని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు.రాష్ట్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలనే కాకుండా ఐఏఎస్ లాంటి ఉన్నత స్థాయి అధికారులను కూడా రౌడీల్లా తయారు చేసిన ఘనత ముమ్మాటికీ చంద్రబాబునాయుడిదే. ఆదర్శప్రాయంగా నిలవాల్సిన కేంద్ర సర్వీసు అధికారులు ఇంత బజారు స్థాయికి దిగజారి గూండాల కంటే హీనంగా ప్రవర్తించడం చంద్రబాబు పాలనలోనే చూస్తున్నాం. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పనిచేసే ఒక అధికారి పక్క రాష్ట్రానికి వెళ్లి పబ్‌లో దాడికి దిగడం ఈ ప్రభుత్వ విచ్చలవిడితనానికి అద్దం పడుతోంది.బెంగళూరులోని కావూర్ బార్ అండ్ రెస్టారెంట్ పబ్‌లో మద్యం సేవించి తందనాలాడుతూ, విచారణకు వచ్చిన పోలీసులపై ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ అత్యంత దురుసుగా ప్రవర్తించడమే కాకుండా చేయి చేసుకోవడం, అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటు. పబ్‌లోని కస్టమర్లపై కూడా దాడికి పాల్పడ్డారు. మన వెనుక చక్రం తిప్పుతున్న చంద్రబాబు ఉన్నాడు.

త్వరలో సింగరేణి కార్మికులకు సొంతిల్లు

జరుగుతుందన్నారు.కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ‘నెహ్రూ కాలనీల’ పేరుతో క్వార్టర్ల నిర్మాణం, ఏరియా ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయికి మించి ఆధునీకరించి అత్యుత్తమ వైద్య సదుపాయాల కల్పనకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని భట్టి తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు లాభాల్లో దసరా బోనస్ 34 శాతం ప్రకటించిన డిప్యూటీ సీఎం.. సింగరేణికి రూ.1,754 కోట్ల మేర లాభాలు వచ్చాయని, ఒక్కో ఉద్యోగికి రూ. 1,53,912 వస్తుందన్నారు. సింగరేణి శాశ్వత కార్మికులుగా 38 వేల మంది ఉన్నారని మరో 30 వేల మంది కాంట్రాక్ట్ వర్కర్లు ఉన్నారని చెప్పారు. కాంట్రాక్ట్ ఎంప్లాయిస్?కురూ. 5,500 బోనస్ ఇస్తామన్నారు.సింగరేణి కార్మికులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు, కార్మికులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేశారు. ఈరోజు(మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. సింగరేణిలో కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. మారుపేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని.. ఇకపై సింగరేణిలో ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ పరీక్షలు చేసే సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు.కరోనా సమయంలో విధులకు హాజరుకాకుండా డిస్మిస్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వన్ టైమ్ ఆప్షన్ కింద వారికి అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణికి చెందిన 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణలో ఉన్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీ నిర్మించి కార్మికులకు అందిస్తామని.. కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని చెప్పారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ పేరిట ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు.ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం మానవీయ కోణంలో తాము నిర్ణయం తీసుకున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సింగరేణి కార్మికులను బీఆర్ఎస్ దోపిడీ చేసిందని ధ్వజమెత్తారు. సింగరేణి ఎన్నికలు వస్తేనే బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తుకువస్తారా అని ప్రశ్నించారు. మారు పేర్ల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని నిలదీశారు. కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ ఏనాడు ఆలోచించలేదని విమర్శించారు. 3389 పోస్టులు సింగరేణిలో భర్తీ చేశామని.. 4237 కారుణ్య నియామకాలు చేపట్టామని తెలిపారు. కోటి రూపాయల బీమా కల్పించి కార్మికులకు అండగా నిలబడ్డామని ఉద్ఘాటించారు. మరోసారి కార్మికులను మోసం చేసేందుకు బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలను గులాబీ పార్టీ ఎందుకు పరిష్కరించలేదని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు.ఇప్పుడు ఉన్న జనాభా ఎంత అని ప్రశ్నించారు. జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..? అని నిలదీశారు. ఈ విషయంలో ఎవరు సమాధానం చెబుతారని అడిగారు. రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు కూడా మోదీకి ఈ విషయం గురించి ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీజేపీ రెండు వర్గాలను తయారు చేస్తోందని.. అనుకూలం ఉన్న వారికి ఓట్లు, ఇతరులను ఓట్లులేని వారిగా తయారు చేస్తోందని ధ్వజమెత్తారు. దేశంలోని పౌరులను మోదీ సర్కార్ రెండు రకాలుగా విడగొడుతోందని మండిపడ్డారు. ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో శాశ్వత విభజనను బీజేపీ తీసుకొస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. సీఈసీపై మరో స్వతంత్ర పోరాటం జరుగుతోందని వెల్లడించారు. జ్ఞానేశ్ గో బ్యాక్ పేరుతో తమ ఆందోళన కొనసాగుతోందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సర్ వ్యతిరేక పోరాటం, మరో స్వతంత్ర పోరాటమేనని.. సైమన్ గో బ్యాక్ పోరాటం లాగే తాము పోరాటం చేస్తామని అన్నారు. ఇన్నాళ్లు సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను అణిచివేశారని మండిపడ్డారు.

చంద్రబాబుతో సమావేశం.. తమిళనాడుకు నీటి విడుదలపై విజయ్ కీలక విజ్ఞప్తి

4.08 టీఎంసీల నీరు ఏపీ అందించింది. ప్రస్తుత పరిస్థితుల్లో మరింత నీటిని విడుదల చేయాలని చంద్రబాబును కోరారు. విజయ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు.. నీటి లభ్యత ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో కేవలం తాగునీటి అంశమే కాకుండా, ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరంగా మారే ‘గోదావరి-కావేరి నదుల అనుసంధానం’ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చకు రావడం ఈ భేటీకి అత్యంత ప్రాధాన్యతను సంతరించిపెట్టింది. నదుల అనుసంధానం ద్వారా భవిష్యత్తులో ఏర్పడే నీటి ఎద్దడిని నివారించవచ్చని, ఇరు రాష్ట్రాల రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు.బెంగళూరు పోలీసులతో ఏపీ కేడర్ ఐఏఎస్ వికాస్ మర్మత్ ఘర్షణ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంగళవారం వికాస్ మర్మత్ ఘర్షణ వ్యవహారం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని సీఎస్‌కు సీఎం స్పష్టం చేశారు. 2019 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ కేడర్ అధికారి వికాస్ మర్మత్. ప్రస్తుతం సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు.

ఇంద్రకీలాద్రిపై వెలసిన విజయవాడ కనకదుర్గమ్మను తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్ దర్శించుకున్నారు. ఈరోజు(మంగళవారం) దుర్గమ్మ సన్నిధికి చేరుకున్న విజయ్‌కు దుర్గగుడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆపై శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు అన్నపూర్ణా దేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను తమిళనాడు సీఎం దర్శించుకున్నారు. అనంతరం విజయ్‌కు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆపై దుర్గమ్మ ప్రసాదంతోపాటు అమ్మవారి చిత్రపటాన్ని సీఎం విజయ్‌కు ఆలయ అధికారులు అందజేశారు.కాసేపటి క్రితమే చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న విజయ్‌కు ఏపీ ప్రభుత్వం తరఫున మంత్రి నారాయణ స్వాగతం పలికారు. సీఎం విజయ్‌ను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావడంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో సందడి నెలకొంది. అనంతరం ఎయిర్‌పోర్ట్ నుంచి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. సీఎం విజయ్ వెంటనే మంత్రి నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఇంద్రకీలాద్రిలో అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు విజయ్‌కు ఆలయ మర్యాదలతో దేవాదాయ శాఖ అధికారులు, దుర్గగుడి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ సన్నిధిలో విజయ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు స్వీకరించాక ఆయన ఆంధ్రప్రదేశ్‌కు రావడం ఇదే మొదటిసారి.కాగా, విజయ్ చెన్నై నుంచి విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకి చేరుకున్నారు. అక్కడి నుంచి విజయ్ నేరుగా ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. విజయ్ పున్నమి ఘాట్‌లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0లోనూ పాల్గొననున్నారు. మంగళవారం రాత్రి 9 గంటలకు ఆయన చెన్నై వెళ్తారు.

డెవలప్‌మెంట్ అథారిటీ, టీటీడీ పరిధిలో రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యాలను కల్పించేందుకు రూ.2,750 కోట్లతో సమీకృత టౌన్‌షిప్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితమైన, ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా తిరుపతిలోని అలిపిరి సమీపంలో ఎస్వీ జూపార్కు రహదారి వద్ద సమీకృత యాత్రికుల టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం రూ.2,750 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టులో వసతి, అన్నప్రసాదం, విశ్రాంతి, రవాణా, పార్కింగ్, వైద్య సేవలు, డిజిటల్ సమాచార కేంద్రాలు సహా భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకురానున్నారు. భక్తుల వసతి కోసం రూ.1,332 కోట్లతో నాలుగు బ్లాకుల్లో పది అంతస్తుల చొప్పున మొత్తం 2,700 గదులను నిర్మించనున్నారు. వీటి ద్వారా రోజుకు సుమారు 15 వేల మంది భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉంది. తిరుమల కొండపై వసతులపై ఒత్తిడిని తగ్గించడంతోపాటు, తిరుపతిలోనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. అన్నదానం అత్యంత పవిత్రమైన సేవ అని పేర్కొన్న ముఖ్యమంత్రి... ఆకలితో వచ్చిన భక్తులకు అన్నప్రసాదం, అలసిపోయిన వారికి వసతి కల్పించడం ద్వారా దేవదేవుడికి సేవ చేసినట్లేనని అన్నారు. ఇందులో భాగంగా రూ.160 కోట్లతో నిర్మించనున్న అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులకు ఆహారాన్ని అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపే బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన సమీకృత రవాణా టెర్మినల్‌ను ఏర్పాటు చేస్తున్నారు.తిరుపతి నగరంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.242 కోట్ల అంచనా వ్యయంతో తొమ్మిది మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. మొత్తం 20 కిలోమీటర్ల మేర చేపట్టే ఈ పనుల్లో తుడా రూ.127 కోట్లతో 16.50 కిలోమీటర్లు, టీటీడీ రూ.115 కోట్లతో 3.60 కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేయనున్నాయి. ఈ రహదారులు జాతీయ రహదారులు 140, 71 మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడంతోపాటు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నాయి.

వైఎస్ జగన్‌తో పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ల భేటీ

మేయర్, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులపై వైఎస్సార్‌సీపీ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే నెల్లూరు మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్ రెడ్డి ఖరారయ్యారు. మిగతా అభ్యర్థులపై వైఎస్ జగన్ చర్చిస్తున్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్షి

ఆపదలో అండగా నిలిచిన మాదారం సర్పంచ్ ఉమా నరేష్!

కమ్యూనిస్టు నేత నాగయ్యకు మెరుగైన వైద్యం అందేలా తక్షణ బాధ్యతాయుత చర్యలు



కారేపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్) : అనారోగ్యంతో బాధపడుతున్న కమ్యూనిస్టు నేత రావుల నాగయ్యకు మాదారం సర్పంచ్ ఉమా నరేష్ అండగా నిలిచారు. కుటుంబ సభ్యులు అందుబాటులో లేని సమయంలో బాధ్యతగా స్పందించి, మెరుగైన వైద్యం అందేలా తక్షణ చర్యలు చేపట్టారు. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన రావుల నాగయ్య గత ఐదు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన రక్త కణాల సంఖ్య 50 వేల స్థాయికి పడిపోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు డాక్టర్ సురేష్ సర్పంచ్ ఉమా నరేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఉమా నరేష్, కాంగ్రెస్ నేత నరేష్ కుమార్‌తో కలిసి అంబులెన్స్‌ను ఏర్పాటు చేయించి, వైద్యుల సూచన మేరకు నాగయ్యను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. అక్కడ మెరుగైన వైద్యం అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన సహకారం అందించారు. ఈ సహాయక కార్యక్రమంలో వార్డు సభ్యుడు పాయం మునీందర్, తిరుమలగిరి నరేష్, బానోత్ కోటేష్, ఏనుగు శివయ్య, అంబులెన్స్ డ్రైవర్ పోతనబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఆపద వచ్చినప్పుడు అండగా నిలవడమే తన బాధ్యతగా భావిస్తూ, సకాలంలో స్పందించి నాగయ్యకు సహాయం అందించిన సర్పంచ్ ఉమా నరేష్‌ను స్థానికులు అభినందిస్తున్నారు.

ఆమంచి రాజాలింగము కి ఘన సన్మానం



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నల్గొండ జిల్లా మేనేజింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్నికైన కుమ్మర ముద్దుబిడ్డ, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజాలింగము ని మైసూర్ నగర్ కుమ్మరి శాలివాహన సంఘం కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, సమాజ సేవలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైసూర్ నగర్ కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు కంభంపాటి మహేష్, ప్రధాన కార్యదర్శి ఊట్కూరి సాయి చరణ్, కోశాధికారి ఏరుకొండ హరి, గౌరవ సలహాదారులు సిరిసినవాడ శ్రీనివాస్, కార్యదర్శి ఓరుగంటి గోపాలకృష్ణ, కార్యనిర్వాహకులు ఆరూరి శ్రీను, కట్కూరి శ్రీను, సభ్యులు బొడ్డుపల్లి అంజయ్య,యూత్ అధ్యక్షులు కంభంపాటి రాజు, ఉపాధ్యక్షులు ఊట్కూరి శ్రీను నాయకులు, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

కుప్రియల్ గ్రామానికి నూతనంగా సబ్ స్టేషన్ మశీజూరు చేసినందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించ రు



(లోకల్ గైడ్ 14అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో సదా శివనగర్ మండలంలోని కుప్రియ ల్ గ్రామంలో నూతనంగా సబ్ స్టేషన్ 2 కోట్ల 63 లక్షల85 వేలు మంజూరు చేసినందుకు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు చిత్రపటానికి పాలాభిషేకం సర్పంచ్ జంగారెడ్డి రాజమణి సాయిలు పాలాభిషేకం చేశారు అనంతరశీ సదాశివనగర్ మండలం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అడ్లూరు ఎల్లారెడ్డి సింగిల్ విండో చైర్మన్ లింబ గౌడ్ సూసైడ్ డైరెక్టర్ కిష్టాల రమేష్ ఉప సర్పంచ్ అన్వేష్ గౌడ్ కాంగ్రెస్ విలేజి అధ్యక్షులు భూపతి రెడ్డి వైస్ ప్రెసిడెంట్ రెడ్డి రవి గ్రామ పెద్ద మనుషులు బాణాల వెంకట్ రెడ్డి నారాయణరెడ్డి వార్డ్ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల వినియోగంపై సమీక్ష..



(లోకల్ గైడ్ 14అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. అధ్యక్షతన ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి (రాజీవ్ ఆరోగ్యశ్రీ) వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద బడ్జెట్ విడుదల, ఇప్పటివరకు చేసిన ఖర్చులు, నిధుల వినియోగం, వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల అమలు తీరు, పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. శాఖల వారీగా నిధుల కేటాయింపులు, ఖర్చుల వివరాలను పరిశీలించి, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, శిక్షణ కలెక్టర్ రవి తేజ, జిల్లా ప్రణాళిక అధికారి రఘునందన్, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, మత్స్యశాఖ అధికారి లాయక్ మొయినుద్దీన్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వెంకటేష్ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా కట్టమైసమ్మ... .దర్శనానికి పోటెత్తుతున్న భక్తజనం..!

బుద్వేల్ టీచర్స్ కాలనీలో భక్తి సందడి

ప్రత్యేక పూజలు,మహా అన్నప్రసాదంతో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోతురాజు రామకృష్ణ జ్యోతి దంపతులు

రాజేంద్రనగర్,అక్టోబర్14 లోకల్ గైడ్: అమ్మవారి నామస్మరణతో మార్మోగుతున్న ఆలయం భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ప్రాంగణం రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి పారవశ్యంతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో మూడో రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అన్నపూర్ణాదేవి అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కోటమైసమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు!

ఈ నెల 20 నుంచి మూడు రోజులపాటు జాతర..

భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై సింగరేణి సీఐ నూనావత్ సాగర్, ఎస్సై బైరు గోపి ప్రత్యేక దృష్టి



కారేపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): భక్తుల కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా పేరొందిన ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మ తల్లి జాతరకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న జాతరకు తెలంగాణలోని వివిధ ప్రాంతాలతోపాటు పొరుగు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, దర్శన ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

భద్రతా ఏర్పాట్లపై పోలీసుల పరిశీలన

జాతర ఏర్పాట్లలో భాగంగా సింగరేణి పోలీస్ ఇన్‌స్పెక్టర్ నూనావత్ సాగర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ బైరు గోపి ఆలయ పరిసరాలను పరిశీలించి భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా, వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జాతర సమయంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించి, దర్శనాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోనున్నారు.



భక్తులకు మెరుగైన సౌకర్యాలు

మూడు రోజులపాటు జరిగే జాతరకు భారీగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, ఆలయ పరిసరాల పరిశుభ్రత, వాహనాల పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. భక్తులు సౌకర్యవంతంగా అమ్మవారిని దర్శించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు. రద్దీ సమయాల్లో ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయనున్నాయి.

అన్ని శాఖల సమన్వయంతో జాతర నిర్వహణ

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఆలయ కార్యనిర్వహణాధికారి కే. వెంకటయ్య తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఏడాది దసరా సందర్భంగా నిర్వహించే కోటమైసమ్మ తల్లి జాతరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ ఏడాది కూడా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటంతో జాతర నిర్వహణకు అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పగడాల మోహన్ కృష్ణ, పర్సా లలిత్ సాయి, ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ, భైరవభట్ల సాయిరాం శర్మ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి.

ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని, పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నల్లగొండ జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు.బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) దశరథకు ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. బియ్యం, పప్పులు, వంటనూనెలు, కూరగాయల ధరలు పెరగడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు.మరోవైపు వంటగ్యాస్ ధరల పెరుగుదల మహిళలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు ఆహార భద్రత కల్పించాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్టపరచాలని ఆమె కోరారు. రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, వంటనూనె, చక్కెర తదితర 14 రకాల నిత్యావసర సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మహిళలు, బాలికలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల ద్వారా అమలవుతున్న పౌష్టికాహార పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అర్హులైన పేద కుటుంబాలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, రేషన్ డీలర్లు లేని ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జనాభాకు అనుగుణంగా కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేసి, ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.నిత్యావసర వస్తువులను అధిక ధరలకు విక్రయించడం, అక్రమ నిల్వలు, ఆహార పదార్థాల కల్తీ వంటి అక్రమాలను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు, తూకాల్లో మోసాలు జరగకుండా పర్యవేక్షణ పెంచాలని, ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు.ప్రజల ఆహార భద్రతను కాపాడటంతో పాటు మహిళలు, బాలికల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పాలడుగు ప్రభావతి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కొండ అనురాధ, పాతూరి గోవర్ధన, చనబోయిన నాగమణి, కౌసల్య,వెంకటమ్మ, సుల్తానా, సాయిదమ్మ ,ఉమా, తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి జిల్లా కేంద్రం ప్రతి గ్రామపంచాయతి ఆధ్వర్యంలో 60.మందికి ఉపాధి కూలీల కల్పింకలని జిల్లా కలెక్టర్ తెలిపారు..

(లోకల్ గైడ్ 14అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు సగటున 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి ఉపాధి పనుల అమలులో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఉపాధి పనులు, కూలీల హాజరుపై ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటించాలి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల వేతన ఉపాధి కల్పించాలి– రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు కొత్త అంచనాలను త్వరితగతిన రూపొందించాలికామారెడ్డి జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు ఉపాధి కల్పన, మ మేట్ ల నియామకం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల వేతన ఉపాధి కల్పన, రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కొత్త అంచనాల తయారీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి గ్రామ పంచాయతీలో రోజువారీగా సగటున 60 మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీలు, ఆవాసాల్లో ఉపాధి పనులు ప్రారంభించి, పని కోరే కుటుంబాలకు నిరంతరం ఉపాధి కల్పించాలని సూచించారు. అధికారులు సమయపాలన పాటించాలి ఉపాధి పనుల నిర్వహణలో



అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదనపు కార్యక్రమ అధికారులు, ఇంజినీరింగ్ సలహాదారులు, సాంకేతిక సహాయకులు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకల్లా విధులకు హాజరై, గ్రామాల్లో పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర సహాయకులు, మేటీలు ప్రతిరోజూ ఉదయం 7 గంటలకల్లా విధుల్లో చేరి, కూలీలను సమీకరించి ఉపాధి పనులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఉపాధి కల్పనలో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి ఉపాధి పనుల్లో కూలీల హాజరు తక్కువగా నమోదవుతున్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో వెనుకబడిన మండలాల పనితీరును సమీక్షించి, అవసరమైన చోట అధికారుల నుంచి వివరణ కోరాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అదనపు కార్యక్రమ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కూలీల సమీకరణను పర్యవేక్షించాలని, ప్రతిరోజూ కూలీల హాజరును సమీక్షిస్తూ లక్ష్యాల సాధనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెట్ ల నియామకం, పనితీరుపై నిరంతర పర్యవేక్షణ అన్ని గ్రామ పంచాయతీల్లో సమర్థవంతంగా పనిచేసే మెట్ లను గుర్తించి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మెట్ లు ప్రతిరోజూ కూలీలను సమీకరించి, పనులు సక్రమంగా జరిగేలా చూడాలని, వారి పనితీరును సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల వేతన ఉపాధి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల వేతన ఉపాధి కల్పించే అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. గృహ నిర్మాణ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు కొత్త అంచనాలు సిద్ధం చేయాలి రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి పనులు కల్పించేందుకు అవసరమైన కొత్త అంచనాలను త్వరితగతిన రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల గుర్తింపు, అంచనాల తయారీ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ఉపాధి కల్పించాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఉపాధి పనుల అమలును మరింత మెరుగుపరిచి, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు సగటున 60 మంది కూలీలకు ఉపాధి కల్పించే లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటిస్తూ కూలీల సమీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారి విజయ్ పాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, సీఈఓ చందర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకలపల్లి రెడ్డి

బూర్గుల జెడ్పీ ఉన్నత పాఠశాల "తెలంగాణ పబ్లిక్ స్కూల్"గా ఎంపిక

విద్యారంగంలో నూతన శకం

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య





(లోకల్ గైడ్ షాద్ నగర్) : రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలంలోని బూర్గుల జెడ్పీ ఉన్నత పాఠశాల (ఎస్ఎస్ఎ) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "తెలంగాణ పబ్లిక్ స్కూల్" (రూరల్ మోడల్/ప్రతిష్టాత్మక పాఠశాలల ఆధునికీకరణ) జాబితాలో చోటు దక్కించుకుంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ మరియు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ పాఠశాల ఎంపిక కావడం స్థానికంగా హర్షాతిరేకాలను వ్యక్తంచేస్తోంది. పాఠశాల ఆధునికీకరణ మరియు నిధుల కేటాయింపు ఈ పాఠశాలను అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో పాఠశాల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన, హంగులతో కూడిన విద్యను ఒకే చోట అందించేందుకు ఈ నిధులు పూర్తిస్థాయిలో వెచ్చించనున్నారు. ప్రత్యేక వసతులు ఓకే ప్రాంగణంలో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య, స్మార్ట్ క్లాస్ రూములు, అధునాతన ల్యాబ్ సౌకర్యాలు, డిజిటల్ లైబ్రరీ వంటి అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు గ్రామీణ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ప్రభుత్వం తీసుకున్న ఈ చొరవ వల్ల బూర్గుల పరిసర ప్రాంతాల గ్రామీణ, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందని ద్రాక్షలా మిగిలిపోకుండా, ఉచితంగానే అంతర్జాతీయ స్థాయి విద్య అందుతుంది. ఈ ఆధునిక వసతుల ద్వారా విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలలో కూడా రాణించడానికి అద్భుతమైన వేదిక ఏర్పడుతుందని విద్యావేత్తలు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. త్వరలోనే పనులు ప్రారంభమై, పాఠశాల పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది.

దుర్గామాత కుంకుమార్చన పూజలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



(లోకల్ గైడ్ షాద్ నగర్) : పాపిరెడ్డిగూడ: పాపిరెడ్డిగూడ గ్రామంలో సర్పంచ్ శశిరేఖ యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత కుంకుమార్చన పూజా కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, ఐకమత్యం, అభివృద్ధి వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. సర్పంచ్ శశిరేఖ యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట అభివృద్ధికి అందరూ కలిసి రావాలి..

పర్వతాపూర్ లో ద్వాక్రా భవనం,బి సి సంఘ,భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే....

అభివృద్ధికి చిరునామాగా షాద్ నగర్ శాసన సభ్యులు శంకరన్న..

పర్వతాపూర్ గ్రామాలలో దుర్గామాత ను దర్శించుకున్న శంకరన్న..





లోకల్ గైడ్ న్యూస్ 14 కొండుర్గ్ : పర్వతాపూర్ లో నూతనంగా నిర్మించిన బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవ కుల భవనం,,మహిళా సంఘ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా కొండుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో బి సి కమ్యూనిటీ భవనం ,ద్వాక్రా భవనం ను చాలా లాంఛనగా. ప్రారంబించారు గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని షాద్ నగర్ శాసన సభ్యులు శంకరన్న తెలిపారు. గ్రామానికి ఇప్పటివరకు 37 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు,సుమారు రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ,పైప్‌లైన్ పనులకు నిధులు కేటాయించామని వెల్లడించారు.అలాగే గ్రామంలో 107 వీధి దీపాలను మంజూరు చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు సామాజిక కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో దోహదపడతాయని తన పర్యటనలో భాగంగా గ్రామంలో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గామాత అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సూచన కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనిత జితేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదిక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, సర్పంచులు ఆంజనేయులు,అమర్నాథ్ రెడ్డి, నర్సింహులు,జంగయ్య,రాజ్ కుమార్,శ్రీకాంత్,మాజీ ఎంపీటీసీ అంజిరెడ్డి,మల్లేష్ గౌడ్,పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ బోయ , అశోక్,పీఏసీఎస్ డైరెక్టర్ రత్నమ్మ రాములు, మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రాకేష్,వార్డు సభ్యులు సరిత నర్సింహులు, పద్మమ్మ, మల్లేష్, సునీత, అశోక్, నర్సింహులు, నాయకులు శ్యాంసుందర్, జంగయ్య, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు..

చిన్నారుల నృత్య ప్రదర్శనకు ప్రేక్షకుల ప్రశంసలు



గండిపేట్, అక్టోబర్ 14 (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ష కోట్ డివిజన్ హిమగిరి కాలనీ జై మాతాదీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి అమ్మవారి మండపం ప్రాంగణంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన నయనానందంగా సాగింది. మయూరి డాన్స్ ఇన్‌స్టిట్యూట్ గురువు ముట్నూరు శిరీష మార్గదర్శకత్వంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లో చక్కని హావభావాలు, లయబద్ధమైన నృత్య కదలికలతో చిన్నారులు తమ కళా ప్రతిభను చాటుకున్నారు. సంగీతానికి అనుగుణంగా వారు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. చిన్నారుల అద్భుత ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభించాయి. ఈ నృత్య ప్రదర్శనలో వేణెలు ధేయ అంజలి, వేణెలు సాధ్వి అంజనా, గొట్టిముక్కుల శివాని, భావ్య మహాలక్ష్మి, నూకల మహతి శ్రీ, దుండాటి నిహిరా రెడ్డి, బోయలపల్లి జ్ఞాన, రాపోలు ఆద్య, కురిమిండ్ల సహస్రిత, కొంగరి వీక్ష, ఏలూరి సాన్విక, ఏలూరి లాస్విక తదితర చిన్నారులు పాల్గొని తమ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జై మాతాదీ యూత్ అసోసియేషన్ సభ్యులు, చిన్నారుల తల్లిదండ్రులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

మంగలి తండాలో నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ ఉక్కుపాదం!

200 లీటర్ల బెల్లం పులుపు మిశ్రమం ధ్వంసం.. 4 లీటర్ల నాటుసారా స్వాధీనం.. ఇద్దరిపై కేసులు



కారేపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలం మంగలి తండాలో అక్రమ నాటుసారా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు మెరుపుదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో విక్రయానికి సిద్ధంగా ఉన్న 4 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం పులుపు మిశ్రమాన్ని ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. డీటీఎఫ్ సీఐ ఎన్. రంగస్వామి, సింగరేణి ఎక్సైజ్ సీఐ పి. లింగయ్య ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమ నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాటుసారాతో ఆరోగ్యానికి ముప్పు!

నాటుసారా సేవించడం ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించవచ్చు. కల్తీ పదార్థాలతో తయారైన మద్యం ప్రాణాపాయానికి కూడా దారితీయవచ్చు. ప్రజలు ఇలాంటి అక్రమ మద్యం జోలికి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ఎక్కడైనా నాటుసారా తయారీ లేదా విక్రయాలు గుర్తిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల భద్రత దృష్ట్యా అక్రమ మద్యం వ్యాపారాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ డి. ప్రకాష్‌రావుతో పాటు ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

అరుణోదయ కాలనీలో డిప్యూటీ కమిషనర్ పర్యటన





వన్ డే -- వన్ వార్డ్ కార్యక్రమంలో ప్రజా సమస్యలపై ఆరా

గండిపేట్, అక్టోబర్ 14 (లోకల్ గైడ్): ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న "వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం నార్సింగి సర్కిల్--45 పరిధిలోని 124వ వార్డు, అరుణోదయ కాలనీలో డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బందితో మాట్లాడి కాలనీలో నెలకొన్న పౌర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో పర్యటించి పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులను పరిశీలించారు.

సీసీ రోడ్లు, వీధి దీపాల సమస్యలపై దృష్టి

అరుణోదయ కాలనీలోని పలు ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులను పరిశీలించి, వాటిని చేపట్టాల్సిన అవసరాన్ని సమీక్షించారు. పనిచేయని వీధి దీపాలు, సరైన వెలుతురు అందని ప్రాంతాలపై స్థానికులు చేసిన ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన వెలుతురు, భద్రత కల్పించేందుకు అవసరమైన ప్రాంతాల్లో సింగిల్ ఆర్మ్ స్ట్రీట్‌లైట్ పోల్స్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు

కాలనీలోని పలు ప్రాంతాల్లో రోడ్లను ఆక్రమించి నిర్మించిన ర్యాంపులు, పారపెట్ గోడలు, ఇతర కట్టడాలను డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. రోడ్డు ఆక్రమణలను తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీధి కుక్కల సమస్య పరిష్కారానికి శానిటేషన్, వెటర్నరీ విభాగాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, సాంకేతికంగా సాధ్యమైన మేరకు, అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుర్తించిన ప్రాంతాలను ఇంజినీరింగ్, శానిటేషన్, ఇతర విభాగాల సిబ్బంది వెంటనే పరిశీలించి, అవసరాలను అంచనా వేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ కార్తీక్, ఎస్‌డబ్ల్యూఎం డీఈ అన్వేష్ రెడ్డి, ఏఈలు శ్రీనేష్, సంతోష్, వార్డు ఆఫీసర్ మంజుల, బిల్ కలెక్టర్ సరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. "వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు నార్సింగి సర్కిల్--45, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కృషి చేస్తోందని అధికారులు తెలిపారు.

కాశిరెడ్డిగూడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

సర్పంచ్ రామలింగం గౌడ్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



(లోకల్ గైడ్ షాద్ నగర్) : ఫరూక్‌నగర్ మండలం కాశిరెడ్డిగూడ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ రామలింగం గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఆయన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.అనంతరం సర్పంచ్ రామలింగం గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి పేదవాడికి అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన లబ్ధిదారులెవ్వరూ సంక్షేమ ఫలాలకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామాభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్,గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్తులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..

అన్నారం సర్పంచ్ లావణ్య రామకృష్ణ

అన్నారంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



(లోకల్ గైడ్ షాద్ నగర్) : గ్రామ సమగ్ర అభివృద్ధికి తాము నిరంతరం కట్టుబడి ఉన్నామని సర్పంచ్ లావణ్య రామకృష్ణ అన్నారు. అన్నారం గ్రామంలోని 2వ వార్డులో నూతనంగా చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (ఖ+ణ) నిర్మాణ పనులను సర్పంచ్ లావణ్య రామకృష్ణ బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు: ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఓగ్గుల శివశంకర్ యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వార్డు సభ్యులు జి. శ్రీశైలం, సి. యాదయ్య, శ్రీలత, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



లోకల్ గైడ్ అక్టోబర్ 14మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా : కురవి మండలం లో రాష్ట్ర బీఆర్ఎస్ మహిళా నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు. డోర్నకల్ నియోజకవర్గం, కురవి మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామివారిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ రాష్ట్ర బీఆర్ఎస్ మహిళా నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి పద్మ దేవేందర్ రెడ్డి మాజీ ఎంపీ మాలోత్ కవిత మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ , మాజీ జడ్పీ చైర్‌పర్సన్లు శ్రీమతి తుల ఉమ , కుమారి బిందు అంగోత్ మంత్రి శ్రీదేవి కురవి సర్పంచ్ లక్ష్మీ రాజు నాయక్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య పిచ్చి రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పెద్ది వెంకన్న గౌడ్ ఐలి నరహరి గౌడ్ బొడ శ్రీను నాయక్ గుగులోత్ నెహ్రూ నాయక్ సంగేమ్ భరత్.భద్రు భోజ్య నాయక్ బాణోత్ శారద అంగోత్ కాంతి తదితరులు పాల్గొన్నారు

నూతన గృహ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరన్న ..

నమ్మిన కార్యకర్తలకు నాయకుడిగా వారికి అండగా నిలిచే సేవకుడిగా శంకరన్న..లిలి



లోకల్ గైడ్ న్యూస్ 14 కొండుర్గ్ : కొండుర్గ్ మండలంలోని బైరంపల్లి గ్రామంలో తనను నమ్మిన కార్యకర్తలకు ఆత్మ బంధువుల అండగా నిలిచారు,శంకరన్న గ్రామా ఇందిరమ్మ హౌస్ కమిటీ సబ్యులు చిన్నబిక్కి ప్రసాద్ --రమాదేవి దంపతుల నూతన గృహ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక సమయం కేటాయించి వారికి శాలువాతో సత్కరించి మంచి మనసుతో సకల సంపదలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు అక్కడకు వచ్చిన ప్రతి ఒకరిని పేరు పేరున పిలిచి వారితో పోటో దిగేందుకు ప్రత్యేక. సమయం కేటాయించి వారికి సంతోషం పంచి నూతన వాటిలో నూతన ఉస్తాహం నింపారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సులోచన కృష్ణారెడ్డి, ప్రాథమిక. సహకార సంఘం చైర్మన్ తుమ్మల పల్లి అనిత ,--జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు, కోగిరి పురుషోత్తం రెడ్డి, డి సి సి ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ గౌడ్, డి సి సి కార్యదర్శి ఎర్రవరం అంజిరెడ్డి, ముట్నూర్ సర్పంచ్ కనక మామిడి అంజయ్య,,పులును మామిడి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, సాయిరెడ్డి, మాజీ సర్పంచ్,జంగీర్, బైరశీపల్లి గ్రామ సర్పంచ్. పెద్దింటి జంగమ్మ,,-- శ్రీకాంత్, ఉపసర్పంచ్. కుంట్లోళ్ళ నరేష్, మాజి సర్పంచ్ ఎర్ర ఆంజనేయులు. కాంగ్రెస్ నాయకులు బోద మల్లేష్. కుమార్ నర్సింలు, విజయ్.మల్లేష్, పాల్గొన్నారు..

తుక్కుగూడ లో అక్రమ నిర్మాణాల తొలగింపు



మహేశ్వరం , (లోకల్ గైడ్) : తుక్కుగూడ: జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ పరిధిలోని తుక్కుగూడ వార్డు. శ్రీశైలం హైవే రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా ఫుట్ పాత్ లను ఆక్రమించి వేసిన షెడ్లపై జీహెచ్ఎంసీ అధికారులు ఉక్కుపాదం మోపారు. శంషాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, టీపీవో సంతోష్ సింగ్ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టారు. రోడ్డుకు 50 ఫీట్ లోపల అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించేందుకు నాలుగు జేసీబీలను రంగంలోకి దింపిన అధికారులు.. పోలీసు బలగాలతో కలిసి ఉదయం నుండే కూల్చివేతలు చేపట్టారు

శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారికి జన్మదిన సందర్భంగా

బేగంపేట క్యాంప్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన..

మారబోయి న రవి యాదవ్



హైదరాబాద్, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ శాసనమండలిలో ప్రతిపక్ష నేత, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారికి మారబోయిన రవి యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం బేగంపేటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మధుసూదనాచారిని మర్యాదపూర్వకంగా కలిసిన రవి యాదవ్, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ.. మధుసూదనాచారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధిస్తూ సంపూర్ణ ఆయుష్షుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్‌గా, శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా మధుసూదనాచారి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మధుసూదనాచారి, ప్రజా సమస్యలపై మండలిలో గళం వినిపిస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్నారని రవి యాదవ్ పేర్కొన్నారు. ఆయన అనుభవం, నాయకత్వం యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాంత్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకుర్తి రాంరెడ్డి

కార్యాలయ శ్రేష్ఠతపై గీతంలో యాజమాన్య వికాస కార్యక్రమం


-హెటెరో సహకారంతో స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ఎండీపీ ప్రారంభం



పఠాన్ చేరు, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ), హెటెరో సహకారంతో 'భావ వ్యక్తీకరణ, సహకారం, నిబద్ధత: కార్యాలయంలో అత్యుత్తమ పనితీరు కోసం మూడు 'సీ'ల ప్రయోజనం' అనే అంశంపై రెండు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమాన్ని (ఎండీపీ) బుధవారం ప్రారంభించింది. జ్యోతి ప్రజ్వలనతో జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమంలో జీఎస్బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, హెటెరో అభ్యసన, అభివృద్ధి విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసన్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కున్మన్ మిశ్రా, సంస్థాగత అభివృద్ధి-మానవ వనరుల నిర్వహణ విభాగం చైర్ డాక్టర్ కె.ఎన్.రేఖ పాల్గొన్నారు. స్వాగతోపన్యాసంలో డాక్టర్ దివ్య కీర్తి గుప్తా గీతం కోర్సులు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు, లిబరల్ ఎడ్యుకేషన్, ప్రాంగణ సంస్కృతిని వివరించారు. ప్రతినిధులు అభ్యాస ఫలితాలను పెంచుకునేందుకు ఆలోచనలు, వృత్తిపరమైన అనుభవాలను పంచుకోవాలని కోరారు. డాక్టర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ..నేటి కార్యక్షేత్రంలో నిరంతర అభ్యాసం, వృత్తిపరమైన అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. గీతం వంటి విద్యా వాతావరణం నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి అవకాశం కల్పిస్తుందని, హెటెరో ఉద్యోగుల అభివృద్ధి పట్ల నిబద్ధతతో ఉందని తెలిపారు. డాక్టర్ కె.ఎన్. రేఖ రెండు రోజుల కార్యక్రమ వివరాలు, గ్రూపు అసైన్ మెంట్ గురించి తెలిపారు. నిష్కాపట్యం, బృంద కృషి, సహకార అభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. తొలిరోజు డాక్టర్ రేఖ, డాక్టర్ హనీ కనోజియా కమ్యూనికేషన్, సహకారంపై, డాక్టర్ కున్మన్ మిశ్రా, డాక్టర్ రేఖ కార్యాలయ ప్రవర్తనలు, లెర్నింగ్ లాగ్ పై సెషన్లు నిర్వహించారు. గురువారం సమయ నిర్వహణ, ప్రాధాన్యత, యాజమాన్య దృక్పథం, జవాబుదారీతనంపై సెషన్లు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమలకు చెందిన సుమారు 30 మంది నిపుణులు పాల్గొంటున్నారు.

హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావుకు జన్మదిన శుభాకాంక్షలు


స్వయంగా నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యూత్ నాయకులు.. మిరియాల ప్రీతం



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస రావు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతం ఆయన నివాసానికి స్వయంగా వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ.. నార్నే శ్రీనివాస రావు హైదర్ నగర్ డివిజన్ అభివృద్ధికి చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్పొరేటర్ గా ఉన్న సమయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. నార్నే శ్రీనివాస రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మిరియాల ప్రీతం తెలిపారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆయనకు మరింత కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. అనంతరం నార్నే శ్రీనివాస రావు మాట్లాడుతూ..తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి స్వయంగా తన నివాసానికి వచ్చిన మిరియాల ప్రీతంకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై చూపిస్తున్న అభిమానానికి, ఆప్యాయతకు ధన్యవాదాలు తెలిపారు.

రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందించాలి.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : చిట్యాల మండలం వెలిమినేడు సబ్‌స్టేషన్ వద్ద రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారి ఆధ్వర్యంలో రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో గతంలో ఉన్న పరిస్థితులను మళ్లీ తీసుకొస్తామని చెప్పారని, ఇప్పుడు నిజంగానే రైతులకు విద్యుత్, సాగునీరు సక్రమంగా అందించలేని పరిస్థితులను తీసుకొచ్చారని విమర్శించారు.రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వంటి విద్యుత్ ఉత్పత్తి వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమవుతోందని ప్రశ్నించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా రైతుల మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.కేసీఆర్ మళ్లీ రావాలి.. కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలి అని రైతులు కోరుకుంటున్నారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించి, రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో పాలన సాగించారని గుర్తుచేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన మంత్రులు, ఎమ్మెల్యేలు తమ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని విడనాడి రైతులకు సరిపడా నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో రైతుల ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

శేరిలింగంపల్లి ప్రజలకు, బీజేఎ కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు..ఎస్ అజిత్ కుమార్

అధర్మంపై ధర్మం గెలిచిన పర్వదినం విజయదశమి అని పేర్కొన్న బిజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పవిత్రమైన దేవీ నవరాత్రులు, విజయదశమి (దసరా) పర్వదినాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్.అజిత్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన సనాతన హిందూ సంస్కృతిలో నవరాత్రులు, దసరా అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే నవరాత్రి ఉత్సవాలలో భక్తులు జగన్మాత దుర్గాదేవిని నవదుర్గ రూపాలలో ఆరాధించి శక్తి, జ్ఞానం, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తారని తెలిపారు. అధర్మంపై ధర్మం, అసత్యంపై సత్యం సాధించిన విజయానికి ప్రతీకే విజయదశమి అని ఆయన అన్నారు. రావణాసురుడిపై శ్రీరాముడు సాధించిన ఘన విజయం సమాజానికి ఎల్లప్పుడూ ధర్మ మార్గంలో నడవాలనే శాశ్వత సందేశాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు. "జగన్మాత దుర్గాదేవి దివ్య ఆశీస్సులతో శేరిలింగంపల్లి ప్రజలు, ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న బీజేపీ శ్రేణులు సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, విజయాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సత్యం, ధర్మం మార్గంలో నడుస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగుదాం" అని డాక్టర్ ఎస్.అజిత్ కుమార్ పిలుపునిచ్చారు.

రూ.20 లక్షలతో దీన్‌దయాళ్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన..

గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనేఉంటున్నా..

ప్రజాసమస్యలపరిష్కారమేనా లక్ష్యంలి..





హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్14(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ,ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ నేనెప్పుడూ పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడినే. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నా. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు క్యాంపు కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 31వ ,50 వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్ నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.శాయంపేట డివిజన్‌లో గత మూడేళ్లుగా అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పూర్తిస్థాయి గ్రామీణ వాతావరణం కలిగిన శాయంపేట డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో శాయంపేట పరిధిలోని కొన్ని కాలనీలకు ఎమ్మెల్యేలు సైతం పర్యటించని పరిస్థితి ఉండేదని, తాను గెలిచిన నాటి నుంచి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు.ఇప్పటికే పలు కాలనీల్లో అంతర్గత రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని వివరించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందేలా కృషి చేశామని తెలిపారు. ఇంకా ఇళ్లు మంజూరు కావాల్సిన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రానున్న రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు స్థానిక సమస్యలను తీసుకువచ్చారు. వాటిలో కొన్నింటిని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే, మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మార్క విజయ్,మాజీ కార్పొరేటర్లు మామిండ్ల రాజు,నెక్కొండ కవిత కిషన్,డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్,మాజీ అధ్యక్షులు సురేందర్ ,స్థానిక కాలనీ నాయకులు అశోక్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి : సీపీఎం నేత భూక్య వీరభద్రం

ఢిల్లీలో నిరసనకారులపై నిర్బంధాన్ని ఖండించిన సీపీఎం నేత..

ఎన్నికల కమిషన్ స్వతంత్రత, ఓటర్ల హక్కులను కాపాడాలని డిమాండ్



కారేపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని సీపీఎం జైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విద్యార్థులు, ఖయువజనులు, ప్రజలు నిరసనలు చేపడుతుంటే వారిపై నిర్బంధ చర్యలు విధించడం సరికాదని ఖండించారు. ఎన్నికల కమిషన్ వ్యవహారశైలి, ఓటర్ల హక్కుల పరిరక్షణపై తలెత్తుతున్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక భాగం రామ నరసయ్య భవనంలో బుధవారం సీపీఎం సింగరేణి మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం మండల కమిటీ సభ్యుడు వల్లబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్య వీరభద్రం మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎ×=)లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపిక విధానంలో మార్పులు, ఎన్నికల కమిషన్ స్వతంత్రతపై నెలకొన్న సందేహాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా, రాజ్యాంగబద్ధంగా పనిచేయాలి. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, ఓటు నమోదు నిబంధనల్లో మార్పులు, ఎన్నికల కమిషన్ నిర్ణయాలపై వస్తున్న విమర్శలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై నిరసన తెలిపే ప్రజలకు ప్రజాస్వామ్యబద్ధంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఢిల్లీలో నిరసనకారులపై ఆంక్షలు విధించడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం వంటి చర్యలు ప్రజల హక్కులపై ప్రభావం చూపుతాయని భూక్య వీరభద్రం విమర్శించారు. నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులు, యువకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, జర్నలిస్టులపై నిర్బంధం విధించకుండా ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించడంతోపాటు ఓటర్ల హక్కులను పరిరక్షించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమని స్పష్టం చేశారు. దేశంలో అధిక ధరలు, నిరుద్యోగం, రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా సంపద పరిరక్షణ కోసం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని భూక్య వీరభద్రం పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను చైతన్యపరుస్తూ ఉద్యమాలను నిర్మించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, వజ్జా రామారావు, కురసం శ్రీను, బానోత్ కిషన్, గంగాధర్, ఉపేందర్, పాల్తీయ రాంజీ, వాంకుడోత్ బాబురావు, చల్ల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

కంచర్ల భూపాల్ రెడ్డి

నవంబర్ 6 వరకు ఓటరుగా నమోదు చేసుకోవాలని పట్టబద్రులకు విజ్ఞప్తి.

రైతులు తమ కుటుంబ సభ్యులలో పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా బి ఆర్ ఎస్ కు అండగా నిలవాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులంతా నవంబర్ 6వ తేదీ వరకు ఓటరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి సూచించారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని కోరుతూ పలువురి గృహాలకు వెళ్లి వారిని కోరడంతో పాటు వారి వివరాలను సేకరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం యేటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే యువకులు, పట్టభద్రుడు అంతా ఓటరుగా నమోదు చేయించుకుని బి ఆర్ఎస్ పార్టీకి వెన్నుంటి నిలవాలని కోరారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడుతున్న ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా బాధ్యత తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. పి ఆర్ సి , డి ఏ ల విషయంలో, సి పి ఎస్ రద్దు అంశంలో, 376, 46 జి ఓ ల విషయంలో అధికారంలోకి వచ్చిమూడు సంవత్సరాలు దాటిన ఏ ఒక్క హామీని అమలు చేయని ప్రభుత్వంపై తిరగబడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రాడ్యుయేట్లుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి ఉద్యోగులు, ఏఈఓ లు, పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇలా అందరూ ప్రభుత్వ ఉద్యోగులు బి ఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.అలాగే రైతు సోదరులంతా గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారి కుటుంబ సభ్యులను ఓటర్లుగా నమోదు చేయించి రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. రైతులు పడుతున్న కష్టాలు, శ్రమ, తమ బాధలను కుటుంబంలో గ్రాడ్యుయేట్స్ గా ఉన్న అందరికీ తెలియజేసి కరెంటు ఇవ్వక, సాగునీరు ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, రైతుల సమస్యలను పట్టించుకోని ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, శాసనసభ్యులు రైతుల పొట్ట కొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించేలా తమ కుటుంబ సభ్యులైన గ్రాడ్యుయేట్లకు తెలియజేయాలని, అందరిని ఓటరుగా నమోదు చేయించాలని భూపాల్ రెడ్డి కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లను, వ్యాపారస్తులను, బిల్డర్లను, రైతాంగాన్ని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేయించుకుని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని భూపాల్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి వెంట పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, రెండవ డివిజన్ కార్పొరేటర్ పెరికే యాదయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, , సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ కార్యదర్శి కాసం శేఖర్, కాసం సంతోష్ కుమార్, వీరెల్లి సతీష్ కుమార్, నాగరాజు, వెంకట్ రెడ్డి , తదితరులున్నారు.

చందర్ రావు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంతోషకరమైన దాంపత్య ప్రయాణం కొనసాగాలని ఆకాంక్షించిన..అర్జున్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ: వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న సిహెచ్ చందర్ రావు దంపతులిద్దరికీ హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు. మీ ఇద్దరి ప్రయాణం ప్రేమ, ఆనందం, ఆరోగ్యంతో నిండి ఉండాలని, మీ దాంపత్య బంధం మరింత బలపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ప్రతి ఏడాది మీ ప్రేమ మరింత పెరగాలని, మీ కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాము. మీరిద్దరూ ఒకరికొకరు తోడుగా నిలుస్తూ, ఆదర్శ దంపతులుగా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నాము. మీ జీవితంలో ఎల్లప్పుడూ సంతోషం, ఆరోగ్యం, విజయాలు ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. మీ అన్యోన్య దాంపత్యం ఇలాగే కొనసాగాలని, మీ కుటుంబం సుభిక్షంగా ఉండాలని మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి అదనపు కలెక్టర్: భాస్కర్ రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి బొల్లెపల్లి అక్టోబర్ 14 (లోకల్ గైడ్) : వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. భువనగిరి మండలం లోని బొల్లే పల్లి పీహెచ్‌సీ ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ లో అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, వైద్య పరీక్షలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు మెరుగ్గా అందేలా చూడాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్షి

న్యాయవాది రాజవర్ధన్ మృతికి బార్ అసోసియేష న్ సంతాపం



నారాయణపేట అక్టోబర్ 14: నారాయణపేట కోర్టులో సీనియర్ న్యాయవాది కోట్ల రాజవర్ధన్ రెడ్డి అకాల మృతి పట్ల బుధవారం నారాయణపేట కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు తోటి న్యాయవాది అకాల మరణం ఎంతో భాదను కల్గించింది అని పేర్కొన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,న్యాయవాదులు రఘువీర్ యాదవ్,సలీం,నారాయణ,అమిరొద్దిన్,విజయ భాస్కర్,నర్సింలు,సతీష్,కుర్మన్న,భింరెడ్డి తదితరులు పాల్గొన్నారు

105 రోజులకు చేరిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట అక్టోబర్ 14 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము లో భాగంగా బుడవరంనాటికి 105 రోజులకు చేరింది.లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది.లయన్ సత్యనారాయణ దూత అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శుభ కార్యాల్లో పాల్గొన్న గవినోళ్ల శ్రీనివాస్



నారాయణపేటఅక్టోబర్ 14: నారాయణపేట జిల్లా టి ఆర్ ఎస్ అధ్యక్షుడు గవినూళ్ల శ్రీనివాస్ బుధవారం పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేద ఆసుపత్రిని ఈరోజు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో,మిషన్ భగీరథ ఏ ఈ వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ రక్షణ సేన పార్టీ నారా యణపేట పట్టణ అధ్య క్షులు సంక్లాపూర్ చంద్రు ముదిరాజ్, దామరగిద్ద సర్పంచుల సంఘం అధ్యక్షులు, నారాయణపేట గిరిజన సర్పంచుల సంఘం అధ్యక్షులు శరణ్య నాయక్, అన్నసాగర్ సర్పంచ్ కాష ప్ప, యాదగిరి సంతోష్, సంక్లాపూర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

రీసర్వే పనులను పరి శీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట అక్టోబర్ 14 : జిల్లాలో చేపడుతున్న భూ రీసర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ ప్రియాంక రెవెన్యూ, సర్వే శాఖ అధికా రులను ఆదేశించారు. మరికల్ మండలం వెంకటా పూర్ గ్రామంలో ప్రత్యేక సర్వే బృందాల ఆధ్వర్యం లో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను బుధవా రం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగ తిని సమీక్షించారు. నూత నంగా ఏర్పాటు చేసిన, శిక్షణ పొందిన సర్వే బృం దాల సేవలను సమర్థ వంతంగా వినియోగించు కుంటూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని తహ సీల్దార్, డిప్యూటీ తహసీ ల్దార్, మండల సర్వేయర్ లను ఆదేశించారు. రీసర్వే పనుల పురోగతిని జిల్లా యంత్రాంగం ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నట్లు తెలి పారు.అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభు త్వ ఆదేశాల మేరకు జిల్లా లో ఎంపిక చేసిన గ్రామాల్లో భూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. భూముల కొలత లను కచ్చితత్వంతో చేపట్టి, భూహద్దులను స్పష్టంగా నిర్ధారించేందుకు ఆధునిక రోవర్ సాంకేతిక పరిజ్ఞా నాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే ద్వారా భూ సరిహద్దుల నిర్ధార ణతో పాటు రెవెన్యూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుం దని, భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా నివారించేందుకు దోహ దపడుతుందని పేర్కొ న్నారు.వెంకటాపూర్ గ్రామంలో 640 ఎకరాల భూమి ఉంది అని అధి కారులు కలెక్టర్‌కు వివరిం చారు. ఫౌండేషన్ ప్రకారం రీసర్వే నిర్వహించి, 108 మందికి ఫారం-11 జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎక్లాస్పూర్ గ్రామంలో 24 మందికి సంబంధించి రీసర్వే ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు.సర్వే బృందా ల్లో పనిచేస్తున్న చైన్‌మెన్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం 24 మంది చైన్‌మెన్లు విధులు నిర్వహిస్తున్నట్లు అధికా రులు తెలిపారు. నిర్దేశిం చిన పనులన్నింటినీ రాబో యే 20 రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ రీసర్వే ప్రక్రి యను సజావుగా, పార దర్శకంగా పూర్తి చేసేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏడీ వేణు గోపాల్ రెడ్డి, తహసీల్దార్ రామ్‌కోటి, రెవెన్యూ, సర్వే శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పడమటి ఆంజనేయ స్వామి ఆలయ రాజగోపుర నిర్మాణంలో కీలక ఘట్టం...

గరుడ స్థంభం, గడప రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు



నారాయణపేట అక్టోబర్ 14: మక్తల్. పట్టణంలోని సుప్రసిద్ధ పడమటి ఆంజనే య స్వామి ఆలయ నూత న రాజగోపుర నిర్మాణంలో భాగంగా నిర్వహించిన గరుడ స్థంభం, గడప రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో బుధ వారం మంత్రి వాకిటి శ్రీహరి వాకిటి లలిత దంపతులు సంయు క్తంగా కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడు తూఆధ్యాత్మిక సంప్రదా యానికి , భక్తి భావానికి ప్రతీకగా నిలిచే పడమటి ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా నూతన రాజగోపుర నిర్మా ణం చేపట్టడం, దీనిలో భాగంగా గరుడ స్థంభం, గడప రాయి ప్రతిష్ఠాపనతో ఆలయ నిర్మాణ పనుల్లో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. గరుడ స్థంభం, గడప రాయి ప్రతిష్ఠాపనతో రాజగోపుర నిర్మాణ పనుల్లో మరో కీలక ఘట్టం పూర్తయినట్లు మంత్రి తెలిపారు.మక్తల్ పట్టణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఆలయాల అభివృద్ధి ఎంతో ప్రాధాన్య త కలిగి ఉందన్నారు. పడ మటి ఆంజనేయ స్వామి ఆలయానికి నూతన రాజ గోపుర నిర్మాణం చేపట్టడం ద్వారా ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత పెంపొందించ డంతో పాటు, పట్టణ ఆధ్యాత్మిక గుర్తింపును బలోపేతం చేసే దిశగా ముందడుగు పడిందని మంత్రి తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కార్య క్రమాలు భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించడంతో పాటు, మక్తల్ పట్టణ సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాల కు అందించేందుకు దోహద పడనున్నాయని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశా రు.ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ కమిషనర్ , రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి : ఏబీవీపీ



నారాయణపేట అక్టోబర్ 14: ఎలక్షన్ కమీషన్ కు,భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ బి వి పి నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట నగర శాఖ ఆధ్వర్యంలో డి ఈ ఓ ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణ పేట జిల్లా కన్వీనర్ మన్నె సతీష్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో కొంతమంది ఉపాధ్యాయు లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని 2024 , ఆ తర్వాత జరిగిన ఎలక్షన్లను రద్దు చేయాలని, ఈ వి ఎం లకు బదులుగా బ్యాలెట్ పేపర్ వాడాలని నిరసనలు చేశారన్నారు. ఈ వి ఎం లు సరిగ్గానే పనిచేస్తున్నాయని మాక్ పోలింగ్ నిర్వహించి సర్టిపై చేసిన ఉపాధ్యాయులే నిర సనలు తెలపడం పూర్తిగా రాజ్యాంగానికి, చట్టానికి విరుద్ధమైనటువంటి చర్య అని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులై ఉండి రాజ్యాంగం ద్వారా స్వతం త్ర ప్రతిపత్తి కలిగిన ఎలక్షన్ కమిషన్ నే వ్యతిరేకించడం తీవ్రమైన నేరం అన్నారు. దేశాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యా యులే దేశ వ్యతిరేకులుగా మారారు అన్నారు. దేశభక్తి నూరు పోసే ఉపా ధ్యాయులు ఇప్పుడు దేశ వ్యతిరేకత్వాన్ని విద్యా ర్థులలో దేశ వ్యతిరేక భావ జాలాన్ని నూరిపోస్తున్నా రన్నారన్నారు.అంబేద్కర్ ని కించపరిచే విధంగా ఈ యొక్క ఉపాధ్యాయులు ఆ యొక్క అంబేద్కర్ ముంగి టనే నిరసన కార్యక్రమం చేయడం అన్నది చాలా బాధాకర విషయం అన్నా రు.తక్షణమే ఈ ఉపాధ్యా యులు ఎన్నికల సమ యంలో ఎక్కడైతే విధులు కొనసాగించారో అక్కడ వీళ్ళు చెప్పినట్టే బై ఎలక్షన్లు పెట్టేసి నూతన రాజకీయ నాయకులను ఎన్నుకునే విధంగాచర్యలు చేపట్టాల న్నారు.మక్తల్ మండలంలో ఉపాధ్యాయుడు విద్యార్థు లతో ప్లే కార్డు పట్టించి క్యాబినెట్ మినిస్టర్లను రాజీనామా చేయాలని విద్యార్థుల్లో దేశ వ్యతిరేక బావజలాన్ని పెంపొందిం చినప్పటికీ ఆ ఉపాధ్యా యునిపై ఎలాంటి చర్య లేకపోవడంతోనే నేడు ఇంత మంది ఉపాధ్యాయు లు కూడా ఇలాంటి నిరసన కార్యక్రమానికి పాల్పడడం అనేది జరిగిందన్నారు. ఈ దేశద్రోహానికి పాల్పడిన టువంటి ఉపాధ్యాయులు సూర్యచంద్ర,రెడ్డప్ప ,బాలాజీ, హైమావతి,వెంకటప్ప , భీమయ్య, అశోక్, వాలి యా నాయక్, వెంకట్ నాయక్ తదితర ఉపాధ్యా యులపై తక్షణమే చర్యలు తీసుకొని రాజ్యాంగ విలు వలను కాపాడాలని లేదం టే రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమం ఉధృ తంగా చేస్తామని హెచ్చ రించారు.ఈ యొక్క కార్య క్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, నగర కార్య దర్శి అరుణ్, నరేష్, ఇంతి యాజ్, తరుణ్ నామాజీ, రోహిత్, సందీప్, రవి, మురళి, అశోక్, భాను ప్రసాద్, ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల జన్మోత్సవం

50 మంది బాలింతలకు బేబీ కిట్ల పంపిణీ



ఖమ్మం, అక్టోబరు,14: లోకల్ గైడ్ : జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి పాలేటి ప్రమీలా గారి ఆధ్వర్యంలో బేటీ బచావో -- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల జన్మోత్సవం (బేటీ జన్మోత్సవం) కార్యక్రమాన్ని బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతా శిశు కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ శ్రీజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన 50 మంది బాలింతలకు బేటీ జన్మోత్సవం కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో ఆడపిల్లలకు అవసరమైన దుస్తులు, టవల్స్, ఇతర నిత్యావసర వస్తువులతో పాటు పండ్లను కూడా అందించారు. ఆడపిల్లల జననాన్ని గౌరవిస్తూ, వారి పట్ల సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం, బాలికల సంరక్షణ, విద్య, ఆరోగ్యం, సాధికారతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఆడపిల్లలు కుటుంబానికి, సమాజానికి గర్వకారణమని, బాలికల జననాన్ని ఆనందంగా స్వాగతించాలని, బాలికలకు సమాన అవకాశాలు కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బాలికల పట్ల వివక్షను తొలగించి, వారి ఆరోగ్యం, విద్య, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు గారు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ గారు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.డి. సమ్రీన్ జెండర్ స్పెషలిస్టులు పి. ప్రమీలా, ఆర్. వాసంతి, ఎస్ఎఫ్ఎల్ కె. సతీష్, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కొమినేని బాబు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ ఎన్. ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్య శిక్షణతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలీ కలెక్టర్: అనురాగ్ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి యాదగిరిగుట్ట, అక్టోబర్ 14 (లోకల్ గైడ్) : యాదగిరిగుట్ట లోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం సందర్శించారు. శిక్షణ కేంద్రం లోని కార్యక్రమాలను విద్యార్థిని, విద్యార్థుల హాజరు, పరీక్షల నిర్వహణ విధానం, శిక్షణ అనంతరం కల్పిస్తున్న ఉపాధి అవకాశాల గురించి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ కోర్సులు, వాటి ద్వారా శిక్షణ పొందుతున్న వారి సంఖ్య, అందిస్తున్న బోధన, ప్రాక్టికల్ శిక్షణ తదితర అంశాలను పరిశీలించారు. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారో, పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. అనంతరం శిక్షణ కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించి, శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు నిర్వహిస్తున్న పరీక్షల ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా శిక్షణ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని, శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ధనంజనేయులు,తహసీల్దార్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి అదనపు కలెక్టర్: భాస్కర్ రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి బొల్లెపల్లి అక్టోబర్ 14 (లోకల్ గైడ్) : వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. భువనగిరి మండలం లోని బొల్లే పల్లి పీహెచ్‌సీ ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ లో అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, వైద్య పరీక్షలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు మెరుగ్గా అందేలా చూడాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లో ప్రత్యేక ఆధార్ నమోదు, అప్‌డేట్ క్యాంపులు... జిల్లా విద్యాశాఖాధికారిణి వాసంతి

ఖమ్మం, అక్టోబర్ - 14: లోకల్ గైడ్ బ్యూరో : ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, సాధారణ ప్రజల సౌకర్యార్థం ఈ దసరా సెలవుల్లో ప్రత్యేక ఆధార్ నమోదు, అప్‌డేట్ క్యాంపులను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి డి. వాసంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు విద్యాధికారిణి తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపులలో నూతన ఆధార్ నమోదుతో పాటు, విద్యార్థులకు అత్యంత కీలకమైన పెండింగ్ బయోమెట్రిక్ అప్‌డేట్లు, సాధారణ ప్రజలకు అవసరమైన ఇతర ఆధార్ సేవలు అందించబడతాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ, పెండింగ్ బయోమెట్రిక్ అప్‌డేట్లు ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని చేరవేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా విద్యాధికారిణి ఆదేశించారు. ఆధార్ సేవల కొరకు యుఐడిఎఐ నిర్ణయించిన ప్రామాణిక నిబంధనల ప్రకారమే రుసుములు వసూలు చేయాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అదనపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారిణి హెచ్చరించారు. జిల్లాలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, సాధారణ ప్రజలందరూ తమ సమీపంలోని మండల వనరుల కేంద్రం లేదా కేటాయించిన జూనియర్ కళాశాలల్లో సంప్రదించి ఈ దసరా సెలవుల్లో ఆధార్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నార

ఎట్టకేలకు స్పందించిన డిప్యూటీ కమిషనర్



మహేశ్వరం : జల్‌వల్లి,(లోకల్ గైడ్) : జల్‌పల్లి గ్రామంలో చెరువు చుట్టూ జంతు కళేబరాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్త వేయడం పరిపాటిగా గత కొంత కాలంగా కొనసాగుతున్నది అది కూడా డిప్యూటీ కమిషనర్ రోజు వచే దారిలోనే కానీ ఎలాంటి స్పందన లేదని జల్‌పల్లి గ్రామం ప్రజలు వాపోతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పా కార్యాచరణ ముందుకు సాగడం లేదని ప్రజల అభిప్రాయం . ఫిర్యాదు చేసిన తర్వాత తూతూ మంత్రంగా కొనసాగే ఈ కార్యక్రమంలో మళ్ళీ పండగలు వస్తే తప్ప ఎలాంటి స్పందన ఉండదని పలువురు నాయకుల కథనం. మొత్తానికి పరిశుద్య కార్మికులు శ్రమించి ఆ వ్యర్థాలను తొలగిస్తున్నారు. కానీ ఆ పని ఒక రోజులో అయ్యేలా లేదు కానీ కొంత మేర నయమే అని సంతోషంగా ఉన్నారు ఇక్కడి ప్రజలు. ఫిర్యాదు స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ వెంటనే స్పందించడం అభినందనీయం అని తెలిపారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యములో ఎమ్మెల్యేకు వినతి

గ్రామాల సరిహద్దు రోడ్లను మంజూరు చేయండి..

చెక్కలోనిగూడ,పర్వతాపూర్, రామున్నగూడ తంగళ్లపల్లి బి టి, రోడ్డు మంజూరు వినతి..

టీఆర్పీ కొండుర్గ్ మండల అధ్యక్షులు దర్గా వెంకటేష్..



లోకల్ గైడ్ న్యూస్ 14 కొండుర్గ్ : కొండుర్గ్ మండల కేంద్రంలోని పర్వతపూర్ గ్రామాన్ని కలుపుకుంటూ అంతర్గత రవాణా రోడ్ల మార్గాన్ని మంజూరు చేస్తూ బి టి రోడ్ ను నిర్మించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు దర్గా వెంకటేష్ అధ్వర్యంలో షాద్ నగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరన్న కు వినతి పత్రం సమర్పించారు.పర్వతాపూర్ గ్రామములోని మీడికేరి రాజేందర్ ఇంటి నుండి మోహన్ రెడ్డి చింతచెట్టు వరకు డ్రైనేజీ నిర్మాణం కొరకు, ఎస్సీ కాలనికి మురుగు వాసన దోమల బెడద ఎక్కువ కావడంము వలన కాలనీ ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు పర్వతాపూర్ మీదుగా చిన్న ఎల్కిచర్ల, రామున్నగూడ తంగళ్లపల్లి వరకు బిటి రోడ్డు ఏర్పాటు చేయడంము వలన వివిధ గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభము అవుతుంది,షాద్నగర్ నుండి తంగళ్లపల్లి, వెంకిర్యాల , విశ్వనాథపూర్ గ్రామాలకు ప్రజలకు పర్వతాపూర్ మీదుగా వెళ్ళుటకు సులభము అవుతుంది,అని గ్రామీణ గ్రామీణ ప్రాంత రవాణా సౌకర్యాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.వివిధ గ్రామాల ప్రజల అవసరాల దృష్ట్యా చెక్కలోనిగూడ నుండి పర్వతాపూర్ మీదుగా చిన్న ఎల్కిచర్ల మీదుగా రామున్నగూడ తండా నుండి తంగళ్లపల్లి వరకు బి టి రోడ్డు నిర్మాణము చేయించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ మండల అధ్యక్షులు దర్గ వెంకటయ్య, తాలూకా ఉపాధ్యక్షులు మీదికేరి రాధాకృష్ణ, మండల ఉపాధ్యక్షులు మిద్దె ఎల్లరాజు, గ్రామ అధ్యక్షులు కాశ యాదయ్య లు పాల్గొన్నారు..

ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి అదనపు కలెక్టర్: భాస్కర్ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి బొల్లెపల్లి అక్టోబర్ 14 (లోకల్ గైడ్) : వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. భువనగిరి మండలం లోని బొల్లే పల్లి పీహెచ్‌సీ ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీ లో అందుతున్న వైద్య సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, వైద్య పరీక్షలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు మెరుగ్గా అందేలా చూడాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో అదనపు కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల వినియోగంపై సమీక్ష


జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 14 లోకల్ గైడ్ : అధ్యక్షతన ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద బడ్జెట్ విడుదల, ఇప్పటివరకు చేసిన ఖర్చులు, నిధుల వినియోగం, వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల అమలు తీరు, పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. శాఖల వారీగా నిధుల కేటాయింపులు, ఖర్చుల వివరాలను పరిశీలించి, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, శిక్షణ కలెక్టర్ రవి తేజ, జిల్లా ప్రణాళిక అధికారి రఘునందన్, జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, మత్స్యశాఖ అధికారి లాయక్ మోయినుద్దీన్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వెంకటేష్ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అట్ల నైవేద్యంతో గౌరమ్మకు పూజలు.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అట్ల బతుకమ్మ శుభాకాంక్షలు.. తెలిపిన మిరియాల ప్రీతం





శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ఆడపడుచులందరికీ అట్ల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు. అట్ల నైవేద్యంతో గౌరమ్మకు పూజలు చేసి, వాయనాలు అందిస్తూ సంప్రదాయ సాంస్కృతిక వైభవంతో తెలంగాణ నేల పులకించాలని, ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. బతుకమ్మ పండుగలో అత్యంత విశిష్టమైన రోజు అట్ల బతుకమ్మ. తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలలో ఎనిమిదో రోజు జరుపుకునే ఈ పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు అట్లు నైవేద్యంగా సమర్పించి గౌరీదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. పసుపు, కుంకుమ, గాజులు, వాయనాలు ఇచ్చిపుచ్చుకుంటూ ఆప్యాయతలను పంచుకుంటారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక. పూలను పేర్చి, చుట్టూ చేరి ఆడిపాడే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ఆత్మగౌరవానికి నిదర్శనం. అట్ల బతుకమ్మ సందర్భంగా మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గౌరమ్మ ఆశీస్సులతో ప్రతి ఇంటా వెలుగులు నిండాలని కోరుకుంటున్నాను. తెలంగాణ సంస్కృతిని కాపాడుకుంటూ, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పిలుపునిస్తున్నాను.

విదేశీ వైద్య విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు -

వికారాబాద్ న్యాయవాది రాజేందర్ గౌడ్



లోకల్ గైడ్ వికారాబాద్‌లోని జిల్లా బ్యూరో ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని నాగేందర్ గౌడ్ గారి కార్యాలయంలో విదేశీ వైద్య విద్య పూర్తి చేసిన వైద్యులు (ఎఫ్.ఎమ్.జి.ఈ) చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రాజేందర్ గౌడ్ గారు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ... తక్షణమే స్పందించాలి: విదేశాలలో వైద్య విద్య పూర్తి చేసుకున్న వైద్యులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, వారి విజ్ఞప్తులను పరిశీలించి తగిన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమాన గౌరవ వేతనం చెల్లించాలి: స్వదేశీ వైద్యులతో సమానంగా విదేశీ వైద్య విద్యార్థులకు కూడా గౌరవ వేతనం (స్టైఫండ్) చెల్లించాలని కోరారు. ప్రస్తుతం స్వదేశీ వైద్యులకు అందిస్తున్న సుమారు ?29,700 గౌరవ వేతనాన్ని విదేశీ వైద్యులకు కూడా సమానంగా అందించాలని స్పష్టం చేశారు. వివక్ష చూపకూడదు: వైద్యుల మధ్య ఎటువంటి వ్యత్యాసం చూపకుండా, అర్హులైన ప్రతి వైద్యుడికి సమాన హక్కులు కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు మరియు విదేశీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

హకీంపేట్‌లో వ్యవసాయ అనుబంధ శాఖల ఎక్స్‌పో ఏర్పాట్ల పరిశీలన..

కొడంగల్ నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణ పనుల తనిఖీ



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి / కొడంగల్ : హకీంపేట్‌లో త్వరలో జర గనున్న వ్యవసాయ అనుబంధ శాఖల ఎక్స్‌పో ఏర్పాట్లను ఉన్న తాధికారులు పరిశీలించారు. అదే విధంగా కొడంగల్‌లో నిర్మాణ దశలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవన పనులను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఎక్స్‌పో ఏర్పాట్ల పరిశీలన హకీంపేట్‌లో ఘనంగా నిర్వహించనున్న వ్యవసాయ అనుబంధ శాఖల ఎక్స్‌పో వేదికతో పాటు ఇతర ఏర్పాట్లను అగ్రికల్చర్ ప్లానింగ్ కమిషన్ సెక్రటరీ శ్రీ సురేంద్ర మోహన్ (ఐఏఎస్), జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి (ఐఏఎస్), జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా (ఐపీస్) తదితర సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోకు విచ్చేసే రైతులు, ప్రజలు మరియు వివిధ శాఖల ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కార్యక్రమానికి వచ్చే ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చేపట్టాల్సిన ట్రాఫిక్ మళ్లింపులు, వాహనాల పార్కింగ్ వసతులు మరియు పటిష్టమైన భద్రతా చర్యలపై పోలీస్ శాఖ తీసుకోవాల్సిన వివిధవిధానాలపై చర్చించి తగిన సూచనలు చేశారు. కొడంగల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనుల పరిశీలన ఎక్స్‌పో ఏర్పాట్ల పరిశీలన అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా (ఐపీస్) కొడంగల్‌లో నిర్మాణ దశలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై సంబంధిత కాంట్రాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం భవనం ఏ దశలో ఉంది, ఇంకా ఏయే పనులు మిగిలి ఉన్నాయి అనే అంశాలపై ఆరా తీశారు. నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

1,58,144 మంది ఓటర్ల విచారణ పూర్తి

ఫారం-6 పెండింగ్ దరఖాస్తులను

వచ్చే వారంలోగా పరిష్కరించాలి

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై వివిధ

రాజకీయ పార్టీలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, అక్టోబర్- 14: లోకల్ గైడ్ : ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ కార్యక్రమం, ఎమ్మెల్సీ ఓటరు జాబితా నమోదుపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,75,841 నోటీసులకు గాను ఇప్పటివరకు 1,630 నోటీసుల పంపిణీ మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని 99.07 శాతం నోటీసుల పంపిణీ పూర్తయిందని తెలిపారు. 1,58,144 మందికి విచారణ పూర్తి చేశామని వెల్లడించారు. మిగిలిన విచారణలను నవంబర్ నాటికి పూర్తి చేయాలని, ఓటర్ల నుంచి స్వీకరించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారిని ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫారం-6 దరఖాస్తులను వచ్చే వారంలోగా పరిష్కరించాలి:

జిల్లాలో ఫారం-6కు సంబంధించి మొత్తం 6,435 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటి పరిష్కారంపై ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి వచ్చే వారంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. అర్హులైన దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు జిల్లాలో సుమారు 27 వేల మంది నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. గతంలో 84 వేల మంది ఓటర్లుగా నమోదయ్యారని పేర్కొన్నారు. ఈసారి కనీసం 2 లక్షల మంది గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు.నవంబర్ 6 ఓటరు నమోదు చివరి తేదీ కావడంతో అర్హులైన గ్రాడ్యుయేట్లందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నమోదు ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించి, నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని అన్నారు.

మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, నమోదు ప్రక్రియపై సామాజిక మాధ్యమాలు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానళ్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అర్హులైన గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించి, ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, భారత రాష్ట్ర సమితి ప్రతినిధులు బి. వేణుగోపాల్, ఎం. రమేష్, ఏ. సతీష్ బాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, సీపీఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గేట్ కారేపల్లి నాగులమ్మ సన్నిధిలో ఐదో రోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా !

నూతన వస్త్రాలు, రంగురంగుల పూల బతుకమ్మలతో సందడి.. వేడుకల్లో పాల్గొన్న ఎన్నారై కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు





కారేపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు గేట్ కారేపల్లిలో వైభవంగా జరిగాయి. గ్రామ బస్టాండ్ సెంటర్‌లోని నాగులమ్మ తల్లి విగ్రహం వద్ద మహిళలు, చిన్నారులు సంప్రదాయ పద్ధతిలో నూతన వస్త్రాలు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఐదో రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎన్నారై కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆడబిడ్డలు, యువత, చిన్నారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామా మహిళలు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు, ఆత్మగౌరవానికి, ప్రకృతిపై ప్రేమకు ప్రతీక అని తెలిపారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి, మహిళలంతా ఒక్కచోట చేరి పాటలు పాడుతూ ఆడిపాడటం ఈ పండుగ ప్రత్యేకత అని వివరించారు. పూలను పూజించడం ద్వారా ప్రకృతిని గౌరవించడంతోపాటు కుటుంబాల సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తామని పేర్కొన్నారు. ఐదో రోజు బతుకమ్మను సంప్రదాయం ప్రకారం అట్ల బతుకమ్మగా జరుపుకుంటారని, ఈ రోజున అమ్మవారికి అట్లు నైవేద్యంగా సమర్పించడం ఆచారమని ఆమె తెలిపారు. బతుకమ్మ వేడుకలు మహిళల మధ్య ఐక్యతను పెంపొందించడమే కాకుండా, మన పూర్వీకుల నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప వేదికగా నిలుస్తాయని అన్నారు. నేటి యువత, చిన్నారులకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేస్తూ సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపు అని, ఆడబిడ్డలు ఐక్యంగా జరుపుకునే ఈ వేడుకలు గ్రామాల్లో సోదరభావాన్ని, ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలి.

సమ్మెకు మద్దతు తెలిపిన సీఐటీయూ నాయకులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సి ఐఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల అంతా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని బుధవారం రెండవ రోజు వారు సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్హెచ్ఎం ఉద్యోగులందరిని క్రమబద్ధీకరణ చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం ఉండదని అన్నారు. సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం ప్రతి ఉద్యోగికి క్యాడర్ ఫీక్సేషన్ అమలు చేసి 100% గ్రాస్ శాలరీ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరిని స్టేట్ హెల్త్ సొసైటీ లోనే కొనసాగించి వారికి ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని కోరారు.ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోని ఎన్ హెచ్ ఎం ఉద్యోగికి (2022 నుండి) 5% ఇంక్రిమెంట్ మరియు 8% లాయల్టీ బోనస్ ఇవ్వాలని,ఇతర ప్రభుత్వ శాఖలలో మాదిరిగా ఎన్ హెచ్ ఎస్ / ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న ఉద్యోగులందరికి ప్రతి నెల 5వ తేది లోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న 9 నెలల పి ఆర్ సి మరియు ఏరియర్స్ ను తక్షణమే విడుదల చేయాలని,+.వా అ.శే 60 మరియు 1195 ప్రకారం తక్షణమే పెంచిన వేతనం చెల్లించాలి అదేవిధంగా తగ్గినవారికి పూర్వ వేతనం చెల్లించాలని కోరారు. తక్షణమే ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించి విరమణ కృషి చేయాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు లేనియెడల మిగతా ప్రజా కార్మిక సంఘాలను సహకారంతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్- జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డాక్టర్ హరిప్రియ డాక్టర్ దయానంద్, డాక్టర్ గణేష్, ఉపేందర్ ,తరాల సురేష్, ఎండి ఖలీమ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

రోజుకు సగటున 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి

ఉపాధి పనుల అమలులో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి:

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 14 లోకల్ గైడ్ : ఉపాధి పనులు, కూలీల హాజరుపై ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటించాలి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల వేతన ఉపాధి కల్పించాలి- రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు కొత్త అంచనాలను త్వరితగతిన రూపొందించాలి కామారెడ్డి జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు ఉపాధి కల్పన, మ మేట్ ల నియామకం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల వేతన ఉపాధి కల్పన, రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కొత్త అంచనాల తయారీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి పనులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి గ్రామ పంచాయతీలో రోజువారీగా సగటున 60 మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీలు, ఆవాసాల్లో ఉపాధి పనులు ప్రారంభించి, పని కోరే కుటుంబాలకు నిరంతరం ఉపాధి కల్పించాలని సూచించారు.అధికారులు సమయపాలన పాటించాలి ఉపాధి పనుల నిర్వహణలో అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదనపు కార్యక్రమ అధికారులు, ఇంజినీరింగ్ సలహాదారులు, సాంకేతిక సహాయకులు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకల్లా విధులకు హాజరై, గ్రామాల్లో పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర సహాయకులు, మేటీలు ప్రతిరోజూ ఉదయం 7 గంటలకల్లా విధుల్లో చేరి, కూలీలను సమీకరించి ఉపాధి పనులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఉపాధి కల్పనలో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టిఉపాధి పనుల్లో కూలీల హాజరు తక్కువగా నమోదవుతున్న మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో వెనుకబడిన మండలాల పనితీరును సమీక్షించి, అవసరమైన చోట అధికారుల నుంచి వివరణ కోరాలని సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, అదనపు కార్యక్రమ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కూలీల సమీకరణను పర్యవేక్షించాలని, ప్రతిరోజూ కూలీల హాజరును సమీక్షిస్తూ లక్ష్యాల సాధనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెట్ ల నియామకం, పనితీరుపై నిరంతర పర్యవేక్షణఅన్ని గ్రామ పంచాయతీల్లో సమర్థవంతంగా పనిచేసే మెట్ లను గుర్తించి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మెట్ లు ప్రతిరోజూ కూలీలను సమీకరించి, పనులు సక్రమంగా జరిగేలా చూడాలని, వారి పనితీరును సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90 రోజుల వేతన ఉపాధిఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల వేతన ఉపాధి కల్పించే అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. గృహ నిర్మాణ, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు కొత్త అంచనాలు సిద్ధం చేయాలి రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉపాధి పనులు కల్పించేందుకు అవసరమైన కొత్త అంచనాలను త్వరితగతిన రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల గుర్తింపు, అంచనాల తయారీ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ఉపాధి కల్పించాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఉపాధి పనుల అమలును మరింత మెరుగుపరిచి, ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు సగటున 60 మంది కూలీలకు ఉపాధి కల్పించే లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటిస్తూ కూలీల సమీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారి విజయ్ పాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, సీఈఓ చందర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకలపల్లి రాంరెడ్డి

రాజ్యాంగానికి వ్యతిరే కంగా నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

బిజెపి డిమాండ్



నారాయణపేట అక్టోబర్ 14: ఎలక్షన్ కమీషన్ కు,భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాం డ్ చేశారు. బుధవారం నారాయణపేట నగర శాఖ ఆధ్వర్యంలో డి ఈ ఓ కు వినతి పత్రం సమర్పించా రు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి వడ్డే దత్తు,నక్క సత్యనారా యణ,హన్మతురావు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో కొంతమంది ఉపాధ్యాయు లు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీ నామా చేయాలని 2024 , ఆ తర్వాత జరిగిన ఎల క్షన్లను రద్దు చేయాలని, ఈ వి ఎం లకు బదులుగా బ్యాలెట్ పేపర్ వాడాలని నిరసనలు చేశారన్నారు. ఈ వి ఎం లు సరిగ్గానే పనిచేస్తున్నాయని మాక్ పోలింగ్ నిర్వహించి సర్టిఫై చేసిన ఉపాధ్యాయులే నిర సనలు తెలపడం పూర్తిగా రాజ్యాంగానికి, చట్టానికి విరుద్ధమైనటువంటి చర్య అని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులై ఉండి రాజ్యాంగం ద్వారా స్వతం త్ర ప్రతిపత్తి కలిగిన ఎలక్షన్ కమిషన్ నే వ్యతిరేకించడం తీవ్రమైన నేరం అన్నారు. దేశాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యా యులే దేశ వ్యతిరేకులుగా మారారు అన్నారు. దేశభక్తి నూరు పోసే ఉపా ధ్యాయులు ఇప్పుడు దేశ వ్యతిరేకత్వాన్ని విద్యా ర్థులలో దేశ వ్యతిరేక భావ జాలాన్ని నూరిపోస్తున్నా రన్నారన్నారు.అంబేద్కర్ ని కించపరిచే విధంగా ఈ యొక్క ఉపాధ్యాయులు ఆ యొక్క అంబేద్కర్ ముంగి టనే నిరసన కార్యక్రమం చేయడం అన్నది చాలా బాధాకర విషయం అన్నా రు.తక్షణమే ఈ ఉపాధ్యా యులు ఎన్నికల సమ యంలో ఎక్కడైతే విధులు కొనసాగించారో అక్కడ వీళ్ళు చెప్పినట్టే బై ఎలక్షన్లు పెట్టేసి నూతన రాజకీయ నాయకులను ఎన్నుకునే విధంగాచర్యలు చేపట్టాల న్నారు.మక్తల్ మండలంలో ఉపాధ్యాయుడు విద్యార్థు లతో ప్లే కార్డు పట్టించి క్యాబినెట్ మినిస్టర్లను రాజీనామా చేయాలని విద్యార్థుల్లో దేశ వ్యతిరేక భావజలాన్ని పెంపొందిం చినప్పటికీ ఆ ఉపాధ్యా యునిపై ఎలాంటి చర్య లేకపోవడంతోనే నేడు ఇంత మంది ఉపాధ్యాయు లు కూడా ఇలాంటి నిరసన కార్యక్రమానికి పాల్పడడం అనేది జరిగిందన్నారు. ఈ దేశద్రోహానికి పాల్పడిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీ లకు కర్ని విద్యార్థులు ఎంపిక



నారాయణపేట అక్టోబర్ 14: గ్రామీణ ప్రాంత విద్యా ర్థులు క్రీడల్లో సత్తా చాటు తూ రాష్ట్రస్థాయికి దూసు కెళ్తున్నారు. మక్తల్ మండల పదిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లు ఖో-ఖో క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థా యి పోటీలకు ఎంపికై పాఠ శాలకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారు. ఈ నెల 11న మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖో-ఖో ఎంపిక పోటీల్లో కర్ని పాఠశాలకు చెందిన డి. అరవింద్, వి. నితిన్, బి. రేవతి, రోషిణి అత్యుత్తమ ఆటతీరుతో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన నలుగురు విద్యా ర్థులు ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియం లో జరగనున్న 45వ రాష్ట్ర స్థాయి జూనియర్ ఖో-ఖో పోటీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బి. వెంకటయ్య, వ్యాయామ ఉపాధ్యా యురాలు బి. రూప తెలి పారు.గ్రామీణ ప్రాంతంలో చదువుకుంటూ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. విద్యా ర్థులు క్రమశిక్షణ, పట్టుదల తో సాధన చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ సత్తా చాటి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావా లని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు. రాష్ట్రస్థా యికి ఎంపికైన విద్యార్థు లను గ్రామ సర్పంచ్, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నలుగురు విద్యార్థులు ఒకేసారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావ డంతో కర్ని గ్రామంలో హర్షం వ్యక్తమవుతోంది.

రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

సిపిఎంకార్యదర్శి బండమీది బలరాం



నారాయణపేట అక్టోబర్ 14 : ఎలినీనో ప్రభావం వల్ల జిల్లాలో 11 శాతం లోటు వర్షపాతం నమోదైందని, దీనివల్ల రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి పెట్టుబడులు కోల్పోయి తీవ్ర ఆందోళ నలో ఉన్నారని సిపిఎం నారాయణపేట ఏరియా కార్యదర్శి బండమీది బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నారా యణపేట మండల పరిధి లోని బొమ్మన్‌పాడు గ్రామ శివారులో ఎండిపోయిన టమోటా, వంకాయ తోట లతో పాటు ఇతర పంట పొలాలను సిపిఎం బృందం తో కలిసి ఆయన క్షేత్రస్థా యిలోపరిశీలించారు. ఈ సందర్భంగా ఎండి పోయిన పంటలను చూపిస్తూ రైతులు పడు తున్న ఇబ్బందులను ఆయన అడిగి తెలుసు కున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల వల్ల అన్నదాతలు ఎంతో ఆశతో, అప్పులు చేసి పెట్టిన పెట్టుబడి అంతా మట్టిపాలైందని అన్నారు. 11 శాతం వర్షపాత లోటు కారణంగా సాగునీరు అందక, చేతికొచ్చే దశలో పంటలు కండ్ల ముందే ఎండిపోతుంటే రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని పేర్కొన్నారు. ఎకరాకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపో యారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎండిపోయిన ఆహార ధాన్యాల పంటలకు ఎకరాకు రూ. 25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలనన్నారు. తీవ్రంగా నష్టపోయిన వాణిజ్య మరియు కూరగా యల పంటలకు ఎకరాకు రూ. 50,000 చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు . వ్యవసాయ శాఖ అధికా రులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో ఎండిపోయిన పంట పొలాలను సర్వే చేసి నివేదికలు రూపొందించా లన్నారుఅప్పుల ఊబిలో ఉన్న రైతులు అధైర్యపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి రైతుల్లో భరోసా కల్పించాలి.రైతు భరోసా వెంటనే అందివ్వాలన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో సిపిఎం బొమ్మన్‌పాడు గ్రామ నాయకులు అంతన్ గారి బాల్‌రామ్ ,కంకప్ప, వెంకటేష్,రాములు,నరసింహ,ఒగ్గు బాలప్ప తదితరు లలతో పాటు బాధిత రైతులు జనార్ధన్, బర్ల నాగప్ప, బస్వరాజ్, దానగాళ్ల నాగప్పలు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల్లో పోలీసుల తనిఖీలు

నారాయణపేట అక్టోబర్ 14 : నారాయణపేట పట్టణంలో మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, నిషేధి త ఔషధాల దుర్వినియో గాన్ని అరికట్టడంతో పాటు, యువత మత్తు పదార్థాల కు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టడంలో భాగంగా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ వినయ్, నారాయణపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యం లో పట్టణంలోని వివిధ మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.ఎన్‌డీపీఎస్ చట్టం అమలులో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో మెడికల్ షాపుల్లో ఔషధాల విక్రయ విధానం, నిబంధన ల అమలు, వైద్యుల ప్రిస్క్రి ప్షన్ ఆధారంగా మందుల విక్రయాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ముఖ్యంగా మత్తు కలిగించే స్వభావం ఉన్న ఔషధాలు, నిబంధనల ప్రకారం మాత్ర మే విక్రయించాల్సిన మందుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత మెడికల్ షాపు ల నిర్వాహకులకు సూచిం చారు.ఔషధాల విక్రయాల కు సంబంధించిన నిబంధన లను తప్పనిసరిగా పాటించాలని, అనుమతు లు, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాల ని, నిబంధనలకు విరుద్ధం గా మందులను విక్రయించ రాదని సూచించారు. మత్తు పదార్థాల దుర్వినియో గానికి అవకాశం కల్పించే విధంగా ఎవరైనా వ్యవహ రిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందనిహెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడ టంతో పాటు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. మెడికల్ షాపుల నిర్వాహ కులు పోలీస్, ఔషధ నియంత్రణ శాఖ అధికారు లకు సహకరిస్తూ, చట్టపర మైన నిబంధనలను కచ్చి తంగా పాటించాలని సూచించారు.ఈ తనిఖీల కార్యక్రమంలో నారాయ ణపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2 గాయత్రితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాల రికవరీ, క్రెడిట్ పంపిణీలో పురోగతి సాధించాలి

వెనుకబడిన మండలాలు,
సీసీల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలి.
దసరాలోపు పంపిణీ, డేటా ఎంట్రీ ప్రక్రియ వంద
శాతం పూర్తి చేయాలి.
జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట అక్టోబర్ 14 : స్త్రీనిధి రుణాల రికవరీ, క్రెడిట్ పంపిణీ, స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన లక్ష్యాల సాధనలో మరింత పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశిం చారు. వెనుకబడిన మండలాలు, తక్కువ పనితీరు కనబరుస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ల (సీసీ) పనితీరును సమీక్షించి, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీనిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ జిల్లా స్థాయి రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ గ్రామీణాభి వృద్ధి కార్యక్రమాలను లక్ష్యాల మేరకు అమలు చేయాలని సూచించారు. జిల్లాలో స్త్రీనిధి రుణాల రికవరీలో ప్రస్తుత పురోగతి సంతృప్తికరంగా ఉన్నప్ప టికీ, మరింత మెరుగుద లకు అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కొన్ని మండలాల్లో రికవరీ తక్కువగా ఉండటాన్ని గుర్తించి, సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించా లన్నారు. తక్కువ రికవరీ ఉన్న సంఘాలు, ప్రాంతాల ను గుర్తించి లక్ష్యిత విధానంలో రికవరీ పెంచా లని సూచించారు. ప్రతి వారం మండలాల వారీగా పురోగతిని సమీక్షిస్తూ, ప్రతి నెలా సీసీల పనితీరును అంచనా వేయాలని ఆదేశించారు.పనితీరులో అధిక వ్యత్యాసాలు ఉన్న సీసీలు తమ పనితీరును విశ్లేషించుకుని మెరుగుపర చుకోవాలని సూచించారు. నిర్దేశిత సమయంలో పురోగతి సాధించని వారి పనితీరును తిరిగి సమీక్షిం చి, అవసరమైన చర్యలకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించా రు. రాబోయే మూడు నెలల్లో జిల్లాలో సాధ్యమై నంత ఎక్కువ రుణ రికవరీ సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు.స్త్రీనిధి క్రెడిట్ పంపిణీలో సాధించిన పురోగతిని కొనసాగిస్తూ, అక్టోబర్ నెలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి సంబంధించిన నెలవారీ, వార్షిక లక్ష్యాలను గడువు లోగా సాధించాలన్నారు. ఇతర రుణాల పంపిణీకి సంబంధించిన అంశాల్లోనూ పురోగతి పెంచాలని ఆదేశిం చారు.దసరాలోపు పంపిణీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడంతో పాటు, డేటా ఎంట్రీని ఎప్పటికప్పు డు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను ఉన్నత స్థాయిలో పర్యవేక్షి స్తున్నందున అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో వీఓ భవనాల నిర్మాణానికి మంజూరైన ప్రతిపాదనలపై వెంటనే చర్యలు తీసుకోవా లని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా మంజూరైన భవనాల నిర్మాణ పనులను దసరా తర్వాత ప్రారంభిం చి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించా రు. భవన నిర్మాణాలకు అవసరమైన భూములను గుర్తించి, సంబంధిత గ్రామ పంచాయతీల తీర్మానాల తో ప్రతిపాదనలు పంపిం చాలని ఆదేశించారు. భూముల గుర్తింపు, అనుమతులు, నిర్మాణ పనుల ప్రారంభంలో ఎలాంటి జాప్యం జరగకుం డా ఏపీఎంలు, సీసీలు, సంబంధిత డీపీఎంలు సమన్వయంతో పనిచేయా లని పేర్కొన్నారు. వచ్చే మార్చి నాటికి జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో వీఓ భవనాలు అందుబా టులోకి వచ్చేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవా లని సూచించారు.గోడౌన్లు, భవనాలు, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు నిర్మాణ పనుల ప్రారంభం, పురోగతి, పూర్తి స్థాయిపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాబోయే ఒకటి నుంచి రెండు నెలల్లో పనుల్లో గణనీయమైన పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా పని తీరును నెల రోజుల తర్వా త మరోసారి సమీక్షిస్తామ ని, అప్పటివరకు వెనుకబ డిన ప్రాంతాలు, సిబ్బంది తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమా వేశంలో జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ అధికారి వెంకట్ రాములు, ఎల్ డీ ఎం సురేష్ ఆత్రేయ, మున్సిపల్ కమిషనర్ శంక ర్, జిల్లా మహిళా సమాఖ్య సభ్యురాలు, స్త్రీనిధి సిబ్బంది, ఏపీఎంలు, సీసీలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఉపాధికి చేయూతనిస్తూ మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మన్న గౌడ్



లోకల్ గైడ్ అక్టోబర్ 14 : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం లో 16 వ డివిజన్ చైతన్యనగర్ కాలనీ - కేసముద్రం మున్సిపాలిటీ ఉపాధి మాట విని.. అండగా నిలిచిన సమ్మన్న గౌడ్ చైతన్యనగర్ మహిళలకు రూ. 25,000/-లతో 25 జతల కోలాటం గజ్జెల పంపిణీ. సమ్మిగౌడ్ తో 2 దశాబ్దల బంధం.. బిడ్డలా,ప్రతీ కుటుంబం తో అనుబంధం - జచీ= కాలనీ మహిళలు మహిళల ఉపాధికి చేయూతనిస్తూ మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు.. కేసముద్రం: ఉపాధి కోసం కోలాటం ఆడతామని అడిగిన మహిళల మాట విని, వారి అవసరాన్ని తన బాధ్యతగా భావించి వెంటనే స్పందించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్యనగర్ కాలనీకి చెందిన 25 మంది మహిళలు తమ గ్రూప్ లీడర్ కొమ్ము ఎల్లమ్మతో కలిసి వచ్చి, ఉపాధి కోసం గ్రూప్ కోలాటం కార్యక్రమాలకు వెళ్లేందుకు ఒకే రంగు దుస్తులతో పాటు కాళ్ల గజ్జెలు అవసరమని కోరారు. మహిళల నోట ఉపాధి మాట వినగానే వారి కష్టాన్ని అర్థం చేసుకున్న సమ్మయ్య గౌడ్ వెంటనే స్పందించి రూ, 25,000/- వ్యచ్చించి 25 జతల కోలాటం గజ్జెలను అందించి తన మానవీయతను చాటుకున్నారు. అంతకుముందు 25 మంది మహిళలకు కోలాటం చీరలను కూడా పంపిణీ చేశారు. చైతన్యనగర్ కాలనీతో సమ్మయ్య గౌడ్‌కు ఉన్నది కేవలం 26 ఏళ్ల పరిచయం మాత్రమే కాదు..ప్రతీ మనిషి తో బంధం, ప్రతీ కుటుంబం తో అంతకుమించిన ఆత్మీయ అనుబంధం.ఆ కాలనీ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా, తన అక్కా, చెల్లెళ్లుగా భావిస్తూ.. అన్నదమ్ములా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా నిలుస్తున్నారు. కాలనీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఎవరైనా మరణించినా సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యుడిలా తోడుగా ఉంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఉపాధి కోసం ముందుకు వచ్చినప్పుడు వారి అవసరాన్ని గుర్తించి సహాయం చేయడం ఆయనకు వారిపట్ల ఉన్న అభిమానానికి నిదర్శనంగా నిలుస్తోంది. కొమ్ము ఎల్లమ్మ మాట్లాడుతూ..రెండు దశాబ్దాలుగా మా కాలనీలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా మా కుటుంబంలో పుట్టిన బిడ్డలా స్పందిస్తూ, అన్నదమ్ములా మా కష్టసుఖాల్లో తోడుంటున్నారు. ఉపాధి కోసం మేము ఏది అడిగినా కాదనకుండా సహాయం చేస్తున్నారు. మమ్మల్ని, మా జాతిని తన కుటుంబంలా భావించి కొండంత ప్రేమ చూపిస్తున్న మా కొడుకు, మా అన్న సమ్మన్నకు ఎల్లవేళలా రుణపడి ఉంటాం. మా బృందం, చైతన్యనగర్ కాలనీ తరపున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాశీ.అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ కోటా నుంచి రాజకీయ ఆధిపత్యం వరకు!

రిజర్వేషన్ల వివాదం.. న్యాయస్థానాల జోక్యం..
పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలతో మారిన రాజకీయ
సమీకరణాలు
బీసీ రిజర్వేషన్లపై న్యాయపోరాటం..
మిగిలిన ఎన్నికలపై ఉత్కంఠ
ప్రత్యేక కథనం

లోకల్ గైడ్ అక్టోబర్ 14 : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం లో 16 వ డివిజన్ చైతన్యనగర్ కాలనీ - కేసముద్రం మున్సిపాలిటీ ఉపాధి మాట విని.. అండగా నిలిచిన సమ్మన్న గౌడ్ చైతన్యనగర్ మహిళలకు రూ. 25,000/-లతో 25 జతల కోలాటం గజ్జెల పంపిణీ. సమ్మిగౌడ్ తో 2 దశాబ్దల బంధం.. బిడ్డలా,ప్రతీ కుటుంబం తో అనుబంధం - జచీ= కాలనీ మహిళలు మహిళల ఉపాధికి చేయూతనిస్తూ మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు.. కేసముద్రం: ఉపాధి కోసం కోలాటం ఆడతామని అడిగిన మహిళల మాట విని, వారి అవసరాన్ని తన బాధ్యతగా భావించి వెంటనే స్పందించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్యనగర్ కాలనీకి చెందిన 25 మంది మహిళలు తమ గ్రూప్ లీడర్ కొమ్ము ఎల్లమ్మతో కలిసి వచ్చి, ఉపాధి కోసం గ్రూప్ కోలాటం కార్యక్రమాలకు వెళ్లేందుకు ఒకే రంగు దుస్తులతో పాటు కాళ్ల గజ్జెలు అవసరమని కోరారు. మహిళల నోట ఉపాధి మాట వినగానే వారి కష్టాన్ని అర్థం చేసుకున్న సమ్మయ్య గౌడ్ వెంటనే స్పందించి రూ, 25,000/- వ్యచ్చించి 25 జతల కోలాటం గజ్జెలను అందించి తన మానవీయతను చాటుకున్నారు. అంతకుముందు 25 మంది మహిళలకు కోలాటం చీరలను కూడా పంపిణీ చేశారు. చైతన్యనగర్ కాలనీతో సమ్మయ్య గౌడ్‌కు ఉన్నది కేవలం 26 ఏళ్ల పరిచయం మాత్రమే కాదు..ప్రతీ మనిషి తో బంధం, ప్రతీ కుటుంబం తో అంతకుమించిన ఆత్మీయ అనుబంధం.ఆ కాలనీ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా, తన అక్కా, చెల్లెళ్లుగా భావిస్తూ.. అన్నదమ్ములా వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా నిలుస్తున్నారు. కాలనీలో ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఎవరైనా మరణించినా సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యుడిలా తోడుగా ఉంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఉపాధి కోసం ముందుకు వచ్చినప్పుడు వారి అవసరాన్ని గుర్తించి సహాయం చేయడం ఆయనకు వారిపట్ల ఉన్న అభిమానానికి నిదర్శనంగా నిలుస్తోంది. కొమ్ము ఎల్లమ్మ మాట్లాడుతూ..రెండు దశాబ్దాలుగా మా కాలనీలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా మా కుటుంబంలో పుట్టిన బిడ్డలా స్పందిస్తూ, అన్నదమ్ములా మా కష్టసుఖాల్లో తోడుంటున్నారు. ఉపాధి కోసం మేము ఏది అడిగినా కాదనకుండా సహాయం చేస్తున్నారు. మమ్మల్ని, మా జాతిని తన కుటుంబంలా భావించి కొండంత ప్రేమ చూపిస్తున్న మా కొడుకు, మా అన్న సమ్మన్నకు ఎల్లవేళలా రుణపడి ఉంటాం. మా బృందం, చైతన్యనగర్ కాలనీ తరపున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాశీ.అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు: బీసీ కోటా నుంచి రాజకీయ ఆధిపత్యం వరకు!



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ పార్టీల బలాబలాలను అంచనా వేసే కీలక వేదికగా నిలిచాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, దానిపై తలెత్తిన న్యాయపరమైన వివాదం, ఎన్నికల నిర్వహణలో ఎదురైన సవాళ్లు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశాలయ్యాయి. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల తాజా స్థితిపైనా స్పష్టత అవసరమవుతోంది. అయితే ఈ ఎన్నికలన్నింటికీ ఒకే పరిస్థితి ఉందని భావించడం సరికాదు. ప్రతి ఎన్నికకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్,

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రకుమార్ రెడ్డి

రూ. 3 లక్షల విలువైన 12 మొబైల్ ఫోన్లు రికవరీ

బాధితులకు అందజేసిన ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 14(లోకల్ గైడ్) : మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు వెంటనే 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్' (సీఈఐఆర్) పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. అధునాతన పోలీసు సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన ఫోన్లను వేగంగా రికవరీ చేయవచ్చని ఆయన తెలిపారు...ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో పోయిన మొబైల్ ఫోన్లపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వారి ఐఎంఈఐ నంబర్ల ఆధారంగా సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి, సాంకేతిక పరిజ్ఞానంతో గాలించి సుమారు రూ. 3 లక్షల విలువైన 12 సెల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు.బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ కేపీవీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, అడ్మిన్ ఎస్సై భాస్కరరావు, సీఈఐఆర్ పోర్టల్ నిర్వాహకురాలు మహిళా కానిస్టేబుల్ శ్రీలతతో కలిసి రికవరీ చేసిన ఫోన్లను బాధితులకు అందజేశారు..ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఫోన్లు పోగొట్టుకున్న వారు ఆందోళన చెందకుండా వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని కోరారు. పోయాయనుకున్న తమ ఖరీదైన ఫోన్లు తిరిగి దక్కడంతో బాధితులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తక్కువ సమయంలోనే ఫోన్లను రికవరీ చేయడంలో చొరవ చూపిన ఇబ్రహీంపట్నం క్రైమ్ సిబ్బందిని ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

నల్గొండ నూతన కలెక్టర్ కార్యాలయ నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్.బి. చంద్రశేఖర్ .





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : నల్లగొండ ప్రస్తుత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులన్నీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆయన ప్రస్తుత కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.సమావేశ మందిరం, ప్రజావాణి సమావేశ మందిరం,వి సి హాల్, మంత్రి, కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్లను,ఉద్యోగులు,సిబ్బంది విభాగాలను కలెక్టర్ పరిశీలించి, అవసరమైన ఫర్నిచర్, విద్యుత్ ,ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి హాలులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, సౌండ్ సిస్టం, కంప్యూటర్లు, ప్రొజెక్టర్, ఇంటర్నెట్, ఏసీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి గదికి బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌తో పాటు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, టైల్స్ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. సమావేశ మందిరంలో విద్యుత్, సౌండ్ సిస్టం, సీటింగ్, ఫర్నిచర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. లిఫ్ట్‌లకు అవసరమైన కనెక్షన్లు ఏర్పాటు చేయడంతో పాటు, రెండో అంతస్తులోని కార్యాలయాలకు సీసీ కెమెరాల సౌకర్యం కల్పించాలని, వీడియో కాన్ఫరెన్స్ హాలులో టీవీ, మైక్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవనంలో ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా చూడాలని, గ్లాస్ ఫిట్టింగ్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు. భవనం చుట్టూ ల్యాండ్‌స్కేపింగ్, పార్కింగ్, తెలంగాణ తల్లి విగ్రహం,ఫ్లాగ్ ఏర్పాటు, వంటి పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు, అధికారులు,సిబ్బంది కి అన్ని విధాలా సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి దశరథ , ఆర్ అండ్ బి ఎస్ ఈ. మోహన్,ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ అభిషేక్, ఎలక్ట్రికల్ డి ఈ శృతి, సివిల్ డిఈ ఫణిజ, ఎఈ పుణ్య,ఏవో మోతిలాల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కేశంపేటలో పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కలకం.

వేముల నర్వ శివారులోని స్టోన్ క్రషర్ గదిలో పోలీసుల తనిఖీలు. 33 గ్రాముల గంజాయి స్వాధీనం.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): కేశంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వేముల నర్వ గ్రామ శివారులో గంజాయి కలకలం రేపింది. ఆర్కాన్ మినరల్స్ స్టోన్ క్రషర్ ప్రాంగణంలోని ఓ గదిలో గంజాయి ఉన్నట్లు అందిన సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సుమారు 33 గ్రాముల గంజాయి పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన రామకృష్ణ పటేల్ (31)పై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 13వ తేదీ సాయంత్రం షాద్‌నగర్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ అడ్డాకుల శ్రీకాంత్, పోలీసు సిబ్బంది, క్లూస్ బృందం, పంచ సాక్షులతో కలిసి స్టోన్ క్రషర్ ప్రాంగణంలోని ఓ గదిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గది గోడకు వేలాడదీసిన నల్లటి కవర్‌లో ఎండిన ఆకులు, పువ్వుల మాదిరిగా ఉన్న పదార్థాన్ని గుర్తించారు. అదే గదిలో నివసిస్తున్న రామకృష్ణ పటేల్ వద్ద లభించిన ఈ పదార్థాన్ని పంచ సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. దాని నికర బరువు సుమారు 33 గ్రాములుగా గుర్తించారు. ఈ ఘటనపై కేశంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఎస్ఐ బి. పరమేష్ దర్యాప్తు చేపట్టారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ నిల్వ, రవాణా, విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు.

కోటమైసమ్మ జాతరలో మత విద్వేష ప్రచారం తగదు!

వివాదాస్పద బ్యానర్లు తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం నేత కొండబోయిన నాగేశ్వరరావు





కారేపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో జరిగే కోటమైసమ్మ జాతరలో మత విద్వేషాలను రెచ్చగొట్టే బ్యానర్లను తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, మతసామరస్యాన్ని కాపాడాలని కోరారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా లక్షలాది మంది భక్తులు పాల్గొనే కోటమైసమ్మ జాతరలో మతపరమైన వివాదాలు సృష్టించడం తగదన్నారు. హలాల్ నిషేధం పేరుతో, అమ్మవారి నైవేద్యంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన బ్యానర్లు మతసామరస్యానికి విఘాతం కలిగించేలా ఉన్నాయని విమర్శించారు. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత బ్యానర్లను తొలగించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జాతరను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు బానోత్ బన్సీలాల్, దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, సైదులు, నరసయ్య, యాకేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా పశువైద్య శిబిరాలు!

మంగలిగడ్డ తండాలో 52 పశువులకు చికిత్స.. 74 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ.. రైతులకు అధికారుల సూచనలు



మిడ్జిల్, అక్టోబర్ 14 (లోకల్ గైడ్) : గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తూ పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా మిడ్జిల్ మండలంలోని మంగలిగడ్డ తండాలో బుధవారం పశువైద్య, పశు సంవర్ధక శాఖ, తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సమన్వయంతో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 52 పాడి పశువులకు వైద్య చికిత్సలు అందించగా, 74 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.

పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పాడి పశువులకు సకాలంలో వైద్యం అందించడం, వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రైతులు ఆర్థిక నష్టాలను నివారించవచ్చని మండల పశువైద్యాధికారి డాక్టర్ అనుప శివరాజ్ సూచించారు. పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం, నట్టల నివారణ మందులు అందించడం, పౌష్టికాహారం ఇవ్వడం, పరిశుభ్రమైన వాతావరణంలో పెంచడం ఎంతో ముఖ్యమన్నారు. పశువుల్లో అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

పాడితో అదనపు ఆదాయం

వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకాన్ని చేపట్టడం ద్వారా రైతు కుటుంబాలకు అదనపు ఆదాయం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఎల్‌ఎన్‌ఓ వంటి వాతావరణ ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని పశువులకు తగిన మేత, నీరు అందించడం, వేసవి పరిస్థితులను తట్టుకునేలా పశువుల సంరక్షణ చేపట్టడం అవసరమని వివరించారు. పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు రాయితీపై గడ్డి విత్తనాల పంపిణీ, సెక్స్ సార్టెడ్ సీమెన్ సాంకేతికత ద్వారా ఆడ దూడల జననాన్ని ప్రోత్సహించడం, టీకాలు, వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైతులకు అందుబాటులో వైద్య సేవలు

గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలను మరింత చేరువ చేయడం, పాడి రైతులకు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడం ఇటువంటి శిబిరాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పాల ఉత్పత్తి పెంపునకు రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంగలిగడ్డ తండా సర్పంచ్ జె. చందులాల్, గ్రామ పెద్దలు, పాడి రైతులు జె. రమేష్ నాయక్, జె. భీమ్లా నాయక్, నాను నాయక్, మక్త నాయక్, లోక్య నాయక్, హుస్సేన్ పాల్గొన్నారు. పశువైద్య సిబ్బంది సత్యం (జేవీఓ), దామోదర్ (వీఎల్‌ఓ), సత్యం (ఓఎస్), గోపాలమిత్రులు మల్లేష్, రామకృష్ణ, నర్సింలు, యాదగిరి, వేణుగోపాల్ చారి సేవలందించారు.

తెలంగాణ రాష్ట్రం లో అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం చెయ్యాలి.

రాష్ట్రం లో పది సెంటర్ లు ఏర్పాటు చేయాలీ

అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు.పశ్య పద్మ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలనకు 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని, విజయవాడ కేంద్రంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కోర్టు వెంటనే అమల్లోకి తేవాలని, త్వరితగతిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పశ్య పద్మ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. .అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నల్లగొండ జిల్లా సమావేశం జి యాదయ్య చారి అధ్యక్షతన నల్గొండ మక్దూం భవన్ జరిగింది .ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ గడిచిన 12 సంవత్సరాలు గా పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవటం లేదని భాదను వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే మా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలనకు రాష్ట్రంలో 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేకపోతే బాధితులు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని, తద్వారా వారిపై ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. తెలంగాణలో 3కి బదులు 10 కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాధితులకు సౌలభ్యంగా ఉంటుందని సూచించారు.అగ్రిగోల్డ్ భాదితులు ధైర్యంగా ఉండాలని సమస్య పరిష్కారానికి అసోసియేషన్ నాయకులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. కోర్టు పర్యవేక్షణలో అగ్రిగోల్డ్ భూములకు వేలం నిర్వహించాలని, భూములను చిన్నచిన్న కమతాలుగా చేసి బహిరంగ వేలం ద్వారా విక్రయించడం వలన అధిక మొత్తంలో డబ్బు సమకూరుతుందని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వెరిఫికేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి రజిత ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి యాదయ్య చారి, టి శ్రీను, ఎన్ రూపలత, ఏం యాదగిరి ,వి మాలతి , ఎస్ జయప్రతప్ రెడ్డి,తండు వీరయ్య గౌడ్, ఎల్ వీరేష్ ,సయ్యద్ అలీ , పి లింగయ్య పున్నా శంకర్, రామకృష్ణ ,శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, వెంకట చారి, వెంకటేశ్వర్లు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా పల్లా దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా టి శ్రీను, ఎన్ రూపలత ,ఎం యాదగిరి, తండు వీరయ్య గౌడ్ ,ఎల్ వీరేష్, ప్రధాన కార్యదర్శిగా గన్నవరం యాదయ్య చారి ,సహాయ కార్యదర్శిలుగా సయ్యద్ అలీ ,రవీందర్ రెడ్డి, వి మాలతి ,పి లింగయ్య, కోశాధికారిగా పున్న శంకర్ లను మరియు 28 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వివాహితను అపహరించి అత్యాచారం, దోపిడీ కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నేరస్తులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, మహిళల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహితను అపహరించి, బెదిరించి అత్యాచారానికి పాల్పడటంతో పాటు ఆమె వద్ద ఉన్న ఆభరణాలను దోపిడీ చేసిన కేసులో నిందితుడికి నల్లగొండ మహిళా కోర్టు కమ్ 4 వ అదనపు జిల్లా , సెషన్స్ జడ్జి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.వాడపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 78/2019, సెషన్స్ కేసు నంబర్ 147/2025కు సంబంధించిన ఈ కేసులో నిందితుడు బానోత్ శ్రీను అలియాస్ చిన్నా (35) టాటా ఏస్ వాహనంలో భార్యాభర్తలను ఎక్కించుకొని వారి గమ్యస్థానానికి తీసుకెళ్తున్న సమయంలో ఈ ఘటనకు పాల్పడ్డాడు. వారు దిగాల్సిన ప్రదేశం రాగానే భర్త వాహనం నుంచి దిగిన వెంటనే నిందితుడు వాహనం డోర్ మూసివేసి, వివాహితను బలవంతంగా తనతో పాటు తీసుకెళ్లి అపహరించాడు. అనంతరం ఆమెను బెదిరించి అత్యాచారానికి పాల్పడటంతో పాటు, ఆమె వద్ద ఉన్న ఆభరణాలను దోపిడీ చేసి, మార్గమధ్యలో వదిలేసి అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు వాడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి దర్యాప్తు అధికారి, వాడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె. నరసింహారావు, మిర్యాలగూడ రూరల్ సర్కిల్ అప్పటి సీఐ ఏ. రమేష్ బాబు కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి, న్యాయస్థానంలో నేరం నిరూపణకు అవసరమైన ఆధారాలను సమర్పించడంలో కీలక పాత్ర పోషించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల ప్రాసిక్యూషన్ తరపున న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. కేసు విచారణ అనంతరం గౌరవ న్యాయస్థానం ఐపీసీ సెక్షన్ 366 కింద ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా, సెక్షన్ 376 కింద పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా, సెక్షన్ 392 కింద ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో సంబంధిత ఉత్తర్వుల ప్రకారం అదనపు సాధారణ కారాగార శిక్షను కూడా విధించింది. మొత్తం జైలు శిక్ష 20 సంవత్సరాలు కాగా, మొత్తం జరిమానా రూ.20,000.మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏదైనా నేరం లేదా వేధింపుల ఘటన ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి నేరస్తుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారి, వాడపల్లి ఎస్ఐ కె. నరసింహారావు, మిర్యాలగూడ రూరల్ సర్కిల్ అప్పటి సీఐ ఏ. రమేష్ బాబు, ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి ఆర్. అఖిలతో పాటు, కోర్టు డ్యూటీ విధుల నిర్వహణలో సమన్వయం చేసిన వాడపల్లి ప్రస్తుత ఎస్ఐ డి. సైదులు, మిర్యాలగూడ రూరల్ ప్రస్తుత సీఐ పి.ఎన్.డి. ప్రసాద్, మిర్యాలగూడ డీఎస్పీ జి. రవి, డి.సి.ఆర్.బి సీఐ శ్రీను నాయక్,కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎండీ అద్నాన్ అహ్మద్, లైజన్ అధికారులు హెడ్ కానిస్టేబుల్ పి. నరేందర్, కానిస్టేబుల్ ఎన్. మల్లికార్జున్‌లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

నూతన గృహ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్సీ..

బైరంపల్లి గ్రామంలో నూతన గృహ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..



లోకల్ గైడ్ న్యూస్ 14 కొండుర్గ్ : ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుట నవీన్ కుమార్ రెడ్డి , నేడు కొండుర్గ్ మండలంలోని బైరంపల్లి గ్రామంలో స్థానిక బి ఆర్ఎస్ నాయకులు చిన్న బొక్కి శ్రీకాంత్ బావ మరిది అయిన ప్రసాద్ - రమాదేవి నూతన. గృహ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని గృహ యజమానులను సకల ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఆయన ఆశీర్వదించారు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ,ఆయన అనుచర శ్రేణితో ఆయన అభిమాన. కార్యకర్తలతో పాల్గొన్నారు.. ఈకార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుట నవీన్ కుమార్ రెడ్డి, కొండుర్గ్ మండల ,జడ్పీటీసీ తనయుడు ఎదిరే రామకృష్ణ దినేష్ సాగర్,,మహాదేవపూర్ సర్పంచ్. అనూష ,-రవీందర్ రెడ్డి, విశ్వనాథపూర్ సర్పంచ్, ఎస్ రాములు, చిన్న ఎల్కిచెర్ల మాజీ సర్పంచ్,గోపాల్ నాయక్,ఉత్తరాసిపల్లి సర్పంచ్, సర్పంచ్, గీత --నందు,ఉపసర్పంచ్. హలీం, నాగులపల్లి రామయ్య చిలకమర్రి ఎల్ల రవి, చిన్నబొక్కి శ్రీకాంత్,పెద్ద కుర్వ రామయ్య, పెద్దింటి నర్సింలు. మాజీ డిప్యూటీ సర్పంచ్ నర్సింలు , పెద్దబొక్కి చెన్నయ్య, నర్సింలు,యం.డి గౌస్ పాషా....కంది వనం యాదగిరి రమేష్,,,అరుణ్ కుమార్. చిన్న చెంద్రయ్య పాల్గొన్నారు..



రాధా రాని రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

నారాయణపేట అక్టోబర్ 14: నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబ భవాని మందిర్ ఎస్ ఎస్ కె సమా జము ధ్రువ పేట నారాయ ణపేట వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు బుధవారం రాధా రాణి రూపంలో దర్శన నిచ్చా రు.ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి




నారాయణపేట అక్టోబర్ 14: పి ఆర్ టి యు టీఎస్ ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమా వేశాలు ఈ నెల15 16వ తేదీలలో నల్గొండ పట్టణం లోని జీఎం గార్డెన్ లో జరుగుతాయని నారాయ ణపేట జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు రఘువీర్ తెలిపారు.కౌన్సిల్ సమావే శంలో ఉపాధ్యాయ సమ స్యల మీద భవిష్యత్తు కార్య చరణ అదేవిధంగా రాబోవు రెండు సంవత్స రాల కాలానికి ఎన్నికలు నిర్వహించడం జరుగు తుందనీ తెలిపారు.ఈ సమావేశాలలో నారాయణ పేట జిల్లాలోని పిఆర్టియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు పిఆర్టియు ప్రాథ మిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్ర దం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ఏకైక ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ గౌరవనీయులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పాల్గొని మార్గ దర్శనము చేస్తారని తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

దుర్గామాత సన్నిధిలో చండీ యాగ పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



(లోకల్ గైడ్ షాద్ నగర్) : షాద్‌నగర్ పట్టణంలోని విజయ్ నగర్ కాలనీ యోగ సెంటర్‌లో దుర్గామాత సన్నిధిలో నాయకులు వీరేశం గుప్తా, నక్కల వెంకటేష్ గౌడ్ దంపతులు నిర్వహించిన చండీ యాగ పూజా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, మాజీ సర్పంచులు పల్లె శ్రీనివాస్ రెడ్డి, రాజారామేశ్వర్ రెడ్డి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, నక్కల విజయ్, శ్రీధర్ చారి తదితరులు, కాలనీ యువకులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

నర్సంపేట నియోజకవర్గంలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నర్సంపేట / దుగ్గొండి - లోకల్ గైడ్ : నర్సంపేట నియోజకవర్గంలో మహిళా సాధికారత, గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.దుగ్గొండి మండలంలోని కేశవాపురం, లక్ష్మీపురం, గుడ్డెలుగులపల్లి, తొగర్రాయి గ్రామాల్లో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి రూ.40 లక్షలు, గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు చొప్పున మొత్తం రూ.60 లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీపురం, తొగర్రాయి గ్రామాల్లో ప్రత్యేకంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, గ్రామీణ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.మహిళా సంఘ భవనాల నిర్మాణంతో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు, సంఘ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాలంటీర్లు క్రియాశీలకంగా పనిచేయాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి స్వాతి మురారి



లోకల్ గైడ్ మహబూబాబాద్, అక్టోబర్ 14 : వెట్టి చాకిరీని గుర్తించి నిర్మూలించడంలో పారా లీగల్ వాలంటీర్లు క్రియాశీలకంగా పనిచేయాలని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన వెట్టి చాకిరీ నిర్మూలన పథకాన్ని మహబూబాబాద్ జిల్లాలో అమలు చేసేందుకు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని ఇటుక బట్టీలు, మార్కెట్ యార్డులు తదితర ప్రాంతాల్లో వెట్టి చాకిరీ వంటి చట్టవ్యతిరేక ఘటనలు చోటుచేసుకుంటున్నాయా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ న్యాయ సేవాధికార సంస్థకు సమాచారం అందించాలని, వెట్టి చాకిరీ నిర్మూలన పథకం లక్ష్యాలు, ఉద్దేశాలను వివరించారు. కొన్ని నెలల క్రితం నిజామాబాద్, నల్గొండ జిల్లాల్లోని ఇటుక బట్టీలలో వెట్టి చాకిరీ వ్యవస్థను గుర్తించిన నేపథ్యంలో పారా లీగల్ వాలంటీర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే పారా లీగల్ వాలంటీర్లు వెట్టి చాకిరీ, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక రుగ్మతలను అరికట్టడంలో తమ వంతు కృషి చేయాలని అన్నారు. ప్రజలకు చట్టాలపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు, న్యాయ సేవాధికార సంస్థకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. వెట్టి చాకిరీ బాధితులను గుర్తించడం, వారికి న్యాయ సహాయం అందేలా చూడటం, చట్టవ్యతిరేక చర్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో వాలంటీర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ప్యానెల్ న్యాయవాదులు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రాఘవాపూర్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభం

ప్రభుత్వ విప్ విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 14 (లోకల్ గైడ్) : పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రాఘవాపూర్ ప్రీమియర్ లీగ్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి క్రీడాకారులకు జెర్సీలను, బ్యాట్లను అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం రాఘవాపూర్ గ్రామంలో దుర్గాభవాని నవరాత్రుల సందర్భంగా అమ్మవారి మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని ప్రభుత్వ విప్ విజయరమణ రావు వడ్డించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, క్రీడాకారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కోనాపూర్‌లో మహాచండీ అవతారంలో దుర్గామాత

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. ఆకట్టుకున్న చిన్నారి ఉష శ్రీ నృత్య ప్రదర్శన





లోకల్ గైడ్, కోనాపూర్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోనాపూర్ గ్రామంలో దుర్గామాతను మహాచండీ అవతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో దుర్గామాత సేవా సమితి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం దుర్గామాత వేషధారణలో చిన్నారి ఉష శ్రీ ప్రదర్శించిన నృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారి నృత్య ప్రదర్శనను చూసిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తిమయ వాతావరణంలో కొనసాగాయి.

రోడ్లపై అక్రమ పార్కింగ్, ఆక్రమణలు తొలగింపు

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

ఎస్ఐ చంద్రకుమార్



పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 14 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను నివారించడంతో పాటు వాహనదారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సుల్తానాబాద్ పోలీసులు మరియు మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్లే రహదారిపై డివైడర్ పక్కన అక్రమంగా పార్క్ చేసిన వాహనాలను ఎస్ఐ చంద్రకుమార్ తన సిబ్బందితో కలిసి తొలగించారు. రహదారులపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆటో, జీప్ యజమానులను హెచ్చరించారు.సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా కిరాణా దుకాణాల ముందు ఉన్న ఆక్రమణలను, రహదారిని ఆనుకుని ఏర్పాటు చేసిన పండ్ల దుకాణాలను మున్సిపల్ కమిషనర్ రమేష్ సిబ్బందితో కలిసి తొలగించారు.రోడ్లను ఆక్రమించి ప్రజలకు, వాహనదారులకు రాకపోకల్లో ఇబ్బందులు కలిగించవద్దని ఎస్ఐ చంద్రకుమార్ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, రహదారులు మరియు ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పశువులకు జబ్బు చేస్తే దిక్కెవరు పశువైద్యశాలకు తాళం!

కారేపల్లి ప్రభుత్వ పశువైద్యశాలలో సిబ్బంది గైర్హాజరు.. వైద్యం కోసం వచ్చే రైతులకు తప్పని ఇక్కట్లు



కారేపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): పశువులకు అనారోగ్యం కలిగితే సకాలంలో వైద్యం అందించాల్సిన ప్రభుత్వ పశు వైద్యశాలకే తాళం పడటంతో పశుపోషకులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. కారేపల్లి ప్రభుత్వ పశువైద్యశాలలో బుధవారం సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వైద్యాధికారి ఇందిరా డెయిరీకి సంబంధించిన గేదెల ఎంపిక కోసం ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లగా, వెటర్నరీ అసిస్టెంట్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు ఖమ్మం వెళ్లినట్లు సమాచారం. దీంతో పశువైద్యశాల మూతపడటంతో వైద్యం కోసం వచ్చే రైతులకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడింది.

ఫొటోలు తీస్తే ఆగ్రహం!

పశువైద్యశాలకు తాళం వేసి ఉండటాన్ని మీడియా ప్రతినిధులు ఫొటోలు తీస్తుండగా, గోపాలమిత్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిబ్బంది భోజనానికి వెళ్లారని చెప్పినట్లు తెలిసింది. అనంతరం కార్యాలయాన్ని తెరిచినట్లు సమాచారం. అయితే, సిబ్బంది అందుబాటులో లేని సమయంలో పశువైద్యశాల నిర్వహణ బాధ్యతలను ఎవరు పర్యవేక్షిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

రైతుల పశువులకు వైద్యం అందేదెలా?

పశువులు అనారోగ్యానికి గురైనప్పుడు సకాలంలో చికిత్స అందకపోతే పాడి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పాడి పశువులపై ఆధారపడి జీవించే రైతులకు ప్రభుత్వ పశువైద్యశాల సేవలు ఎంతో కీలకం. ఇలాంటి సమయంలో వైద్యశాల మూతపడి ఉంటే అత్యవసర పరిస్థితుల్లో పశువులకు వైద్యం అందడం ఎలా అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఉన్నతాధికారులు స్పందించాలి!

కారేపల్లి ప్రభుత్వ పశువైద్యశాలలో సిబ్బంది విధుల నిర్వహణ, కార్యాలయం మూసి ఉన్న వ్యవధి, పశుపోషకులకు అందుతున్న సేవలపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. విధుల పర్యవేక్షణను పటిష్టం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పశువైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గగన్‌పహాడ్ ప్రైస్టీజ్ సిటీ పక్కనున్న ములగు చెరువు హద్దుల నిర్ధారణ ఎక్కడ.

98.5ఎకరాల భూమి సర్వేనంబర్లు 80నుంచి90 వరకు,239లో సమగ్ర సర్వే చేపట్టాలి..

చెరువు శిఖం,ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్ పరిధిని తేల్చాలి..

అధికారులకు గ్రామస్తుల వినతి..



రాజేంద్రనగర్,అక్టోబర్14 (లోకల్ గైడ్) : చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో చెరువుల అసలు హద్దులు,వాటి పరిధిలోని భూముల వివరాలపై స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందని గగన్‌పహాడ్ గ్రామస్తులు కోరుతున్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం గగన్‌పహాడ్ పరిధిలో ప్రైస్టీజ్ సమీపంలో ఉన్న ములగును లేక్(పెద్ద చెరువు),లేక్ ఐడీ2921కు సంబంధించి సమగ్ర భూసర్వే నిర్వహించి చెరువు హద్దులను అధికారికంగా నిర్ధారించాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

సర్వే నంబర్లు80నుంచి90వరకు,239లో పరిశీలన..

ములగును చెరువుకు సంబంధించిన పరిధి,పరిసర భూములపై స్పష్టత కోసం సర్వే నంబర్లు80, 81,82, 83,84,85 ,86,87,88,89,90తో పాటు 239లో క్షేత్రస్థాయి సర్వే చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.సంబంధిత రెవెన్యూ రికార్డుల ఆధారంగా భూముల విస్తీర్ణం,సరిహద్దులను పరిశీలించి,చెరువు పరిధికి సంబంధించిన వివరాలను అధికారికంగా నమోదు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చెరువుశిఖం,ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్‌పై స్పష్టత ఏదీ.?

చెరువు పరిరక్షణలో భాగంగా చెరువు శిఖం భూములు,పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్),బఫర్ జోన్ పరిధిని శాస్త్రీయంగా రికార్డుల ఆధారంగా నిర్ధారించడం కీలకమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.చెరువు హద్దులు,పరిసర భూముల మధ్య ఉన్న సరిహద్దులపై స్పష్టత లేకపోతే భవిష్యత్తులో భూవివాదాలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు.

పాత రికార్డుల ఆధారంగా సమగ్ర విచారణ..

గ్రామ మ్యాప్,టిప్పన్,సేత్వార్ తదితర రెవెన్యూ రికార్డులను పరిశీలించి సదరు సర్వే నంబర్లలో ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు లేదా చెరువు పరిధికి సంబంధించిన(బఫర్) భూములు ఉన్నాయా అనే అంశాన్ని తేల్చాలని వినతిలో పేర్కొన్నారు.రికార్డులు,క్షేత్రస్థాయి పరిస్థితుల మధ్య ఏవైనా వ్యత్యాసాలు గుర్తిస్తే వాటిని అధికారికంగా నమోదు చేసి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆక్రమణలు ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

సర్వే సమయంలో చెరువు హద్దుల ఉల్లంఘనలు లేదా ఆక్రమణలు ఉన్నట్లు గుర్తిస్తే,వాటిని సంబంధిత రికార్డులతో నిర్ధారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే ప్రస్తుతం ఏదైనా ఆక్రమణ ఉన్నట్లు నిర్ధారణ కాలేదని,అధికారిక సర్వే,రికార్డుల పరిశీలన ద్వారానే వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

ఆర్‌డీఓ,తహసిల్దార్,లకు వినతి..

ములగును చెరువు పరిరక్షణ,ప్రభుత్వ భూముల రక్షణ దృష్ట్యా రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీధర్,మండల తహసీల్దార్ బొమ్మ రాములు తక్షణమే స్పందించాలని గగన్‌పహాడ్ గ్రామస్తులు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,నూరెడ్డి సాయికృష్ణారెడ్డి, రవికుమార్, వెంకటేష్ గౌడ్, సాయి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి వివరాలను వెల్లడించారు.మండల సర్వేయర్, రెవెన్యూ అధికారులు, అవసరమైన చెరువుల పరిరక్షణశాఖల సమన్వయంతో సమగ్ర సర్వే నిర్వహించి,చెరువు అసలు హద్దులు,ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్ వివరాలను అధికారికంగా నిర్ధారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.సర్వే పూర్తయిన అనంతరం నివేదిక,సర్వే మ్యాప్,హద్దుల వివరాలను నిబంధనల ప్రకారం అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.చెరువు పరిరక్షణకు అధికారులు తీసుకునే చర్యలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

జిల్లా ఆయుష్ శాఖలో అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ: దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ దీపక్ తివారి వెల్లడి



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో : వికారాబాద్ జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, జాతీయ ఆయుష్ మిషన్ (ఎన్ ఎ ఎం) పథకం కింద వికారాబాద్ జిల్లాలో మొత్తం 8 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు.పోస్టుల వివరాలు: ఆయుష్ మెడికల్ ఆఫీసర్ (గ్రా+): 1 ఆయుష్ మెడికల్ ఆఫీసర్: 2 డైటీషియన్: 1 సైకోసోషియల్ కౌన్సిలర్: యోగా ప్రొఫెషనల్: 1 మల్టీ పర్పస్ వర్కర్: 2 ముఖ్యాంశాలు ఉ దరఖాస్తు ప్రక్రియ: దరఖాస్తు గడువు: అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 24 వరకు. కావాల్సిన పత్రాలు: నిర్దిష్ట దరఖాస్తు ఫారంతో పాటు విద్యార్హత, అనుభవ ధ్రువీకరణ పత్రాలు మరియు ఇతర అవసరమైన సర్టిఫికెట్లు జత చేయాల్సి ఉంటుంది. సమర్పించాల్సిన ప్రదేశం: దరఖాస్తులను పూర్తి చేసి, అధికారిక నోటిఫికేషన్‌లో సూచించిన కార్యాలయంలో గడువులోగా సమర్పించాలి. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. సందేహాల నివృత్తికి పని దినాలలో జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిధిలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ ఓ) కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. దరఖాస్తు ఫారమ్‌లు మరియు పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ jఅఎఌతీఖిఎఌన్.వశ్రీఖఅస్ఖుఅఖి.స్ర్శశీఅ.అఅ ను సందర్శించాల్సిందిగా సూచించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

శివకుమార్ రెడ్డి

నారాయణపేట అక్టోబర్ 14: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం నారాయణపేట మండలం పేరపళ్ల గ్రామంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి , డైరెక్టర్ శరణప్ప, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు శంకర్ , వెంకటప్ప , జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన





లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 14: : ఆమనగల్లు పట్టణంలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి, పట్టణ సీఐ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి మైదానంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. దసరా ఉత్సవాలను తిలకించేందుకు ఆమనగల్లు పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని చైర్మన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

దసరా ఉత్సవాలకు వచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు మైదానంలో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఉత్సవాల సందర్భంగా పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను వీక్షించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని, ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ, పోలీసు శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ సూచించారు.

పరిశీలనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నాగిళ్ల జగన్, అనూష, శ్రీశైలం, ఎనుముల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కోఆప్షన్ సభ్యులు అల్లాజి గౌడ్, ఖండే భాస్కర్‌తోపాటు మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచకపల్లి రంగారెడ్డి

పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలి

-మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ పూర్వపు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలోని పట్టభద్రులందరూ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మాజీ కార్పొరేటర్, అడ్వకేట్ బొబ్బ నవత రెడ్డి పిలుపునిచ్చారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి తాను ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత ఎన్నికలలో ఓటు వేసిన వారు కూడా మళ్లీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కోరారు. 2026 నవంబర్ 6వ తేదీలోగా అర్హులైన పట్టభద్రులందరూ నమోదు అయ్యేలా చూడాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, ప్రతి డివిజన్, ప్రతి బస్తీలో పట్టభద్రులను గుర్తించి వారిని ఓటర్లుగా నమోదు చేయించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఓటు విలువను ప్రతి ఒక్కరికీ తెలియజేసి, ఎక్కువ మందిని నమోదు చేయించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. పట్టభద్రుల నమోదుకు అవసరమైన డాక్యుమెంట్లు, ఆన్ లైన్ విధానంపై అవగాహన కల్పించాలని, ఎవరికైనా సందేహాలు ఉంటే తనను సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

అదనపు కలెక్టర్‌తో కలిసి ఎంపీడీఓలు, అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష





లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో : వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌తో కలిసి ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఎంలతో కలెక్టర్ జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండలాల్లో ప్రభుత్వ పథకాల అమలు, వీబీజీ రామ్‌జీ పనులను 100 శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఆయా అంశాలపై మండలాల వారీగా సాధించిన పురోగతిని ఈ సందర్భంగా సుదీర్ఘంగా సమీక్షించారు. అధికారులు తమ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రగతి సాధించకపోతే కఠిన చర్యలు క్షేత్రస్థాయిలోని సమస్యలను పరిష్కరిస్తూ ఫార్మ్ పాండ్స్, సోక్ పిట్స్ (ఇకుడు గుంతలు), అటవీ భూములకు సంబంధించిన అంశాల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి అంశంపై నిరంతరం పర్యవేక్షణ చేపడుతూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని స్పష్టం చేశారు. పనుల అమలులో వెనుకబడిన మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పురోగతి మెరుగుపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వీఓ బిల్డింగ్ పనులు, కమ్యూనిటీ కాంప్లెక్స్ నిర్మాణాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిశీలన పారదర్శకంగా జరగాలి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అర్హతల పరిశీలనపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయి తనిఖీలు, ధ్రువపత్రాల పరిశీలన మరియు ఆన్‌లైన్ డేటా నమోదు ప్రక్రియను ఎంతో పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ (డి ఆర్ డి ఏ) అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఈఈ రవికుమార్, హౌసింగ్ పీడీ మాతృ నాయక్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని వినతి



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని హైకోర్టు పోర్ట్ పోలియో జస్టిస్ భీమపాక నగేష్ ను బెల్లంపల్లి బార్ అసోసియేషన్ తరపున పలువురు ప్రతినిధులు బుధవారం ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఆయన సబ్ కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెరుగు శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ నల్లల సంగీత,లైబ్రేరియన్స్ సెక్రెటరీ సజ్జనపు సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఆదిశక్తి పోచమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

-ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో ఘనంగా 24వ వార్షికోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ ఆదిశక్తి పోచమ్మ తల్లి, కనకదుర్గమ్మ అమ్మవారి 24వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ..ఆదిశక్తి పోచమ్మ తల్లి, కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆలయ 24వ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, కిషన్ రావు, కుమారస్వామి, విఘ్నేశ్వర రెడ్డి, మల్లేష్, లక్ష్మణ్, ధర్మారెడ్డి, వెంకటేశ్వర రావు, సుదర్శన్ రాజు, శ్రీనివాసరావు, సందీప్, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

జైపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరి శీలించి, సిబ్బంది విధుల నిర్వహణ తీరు తెలుసుకున్నారు.స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఎస్ఐ భూమేష్‌ను అడిగి తెలుసుకున్నారు.ఎస్ఐ,స్టేషన్ రైటర్,సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,కేసులు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు.నేరాల నియంత్రణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సీపీ సూచించారు.రౌడీషీటర్లు,సస్పెక్ట్ షీట్‌లో ఉన్న వ్యక్తులు,ఇతర నేరస్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తు,వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ మేనేజ్‌మెంట్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.స్టేషన్ పరిసరాలు,రికార్డులు,ఫైళ్లు, పరికరాలు,పని ప్రదేశాలను పరిశుభ్రంగా క్రమబద్ధంగా ఉంచాలని తెలిపారు.స్టేషన్‌లో విధులు నిర్వహించే ప్రతి అధికారి,సిబ్బందికి సీసీటీఎన్ఎస్‌పై పూర్తి అవగాహన ఉండాలని,అవసరమైన వారికి శిక్షణ అందించి వ్యవస్థపై పూర్తి పట్టు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీపీ ఆదేశించారు.ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి,సంబంధిత శాఖల సమన్వయంతో హెచ్చరిక బోర్డులు,రహదారి సూచికలు,రంబుల్ స్ట్రిప్స్ తదితర భద్రతా ఏర్పాట్లు



చేయించాలని సూచించారు.అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం,రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై నిరంతరం అవగాహన కల్పిస్తు ప్రమాదాల నివారణకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.సీపీ వెంట జైపూర్ ఏసీపీ ఆర్ వెంకటేశ్వర్లు,సిఐ నవీన్ కుమార్ లు ఉన్నారు.

వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనుల్లో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం

వైరా రిజర్వాయర్‌కు వెళ్లే రహదారి, పర్యాటక అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

వైరా పట్టణంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటించిన కలెక్టర్





ఖమ్మం, అక్టోబర్- 14: లోకల్ గైడ్ : వైరా మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వైరా మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంపై కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యాన్ని నివారించి, నిర్దేశిత గడువులోగా నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం రింగ్ రోడ్డు సెంట్రల్ నుంచి వైరా రిజర్వాయర్‌కు వెళ్లే రహదారిని కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ గుట్టపై పర్యాటక అభివృద్ధికి, రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో పనులకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. పర్యాటక అభివృద్ధికి అనుగుణంగా రహదారి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ భవనాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మార్కెట్ నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పాలక వర్గం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, డాక్టర్ కాపా మురళీకృష్ణ, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో వైభవంగా దుర్గామాత నవరాత్రి వేడుకలు..

మహా అన్నదానానికి పోటెత్తిన భక్తులు



కారేపల్లి, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణలో ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోనూ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లో అమ్మవారిని వివిధ అలంకరణలతో ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజల్లో పాల్గొనగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీంతో మండలంలోని పలు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా, దుర్గామాత మండపాలు భక్తుల సందడితో కళకళలాడుతున్నాయి.

సీఎంసీ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన..

జీడిమెట్ల సర్కిల్ లో పర్యటన

-పౌర మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



సైబరాబాద్, అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్ లో ఉదయం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పౌర మౌలిక వసతుల పనులు, ప్రతిపాదిత అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. కుత్బుల్లాపూర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రతిపాదించిన జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల అమలును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గాయత్రి నగర్ ఫేజ్-3 పార్క్ కాంప్లెక్స్ వద్ద పార్కును వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజల వినియోగానికి అవసరమైన అదనపు సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, గాయత్రి నగర్ వార్డు కార్యాలయం సమీపంలో ప్రతిపాదించిన క్రీడా మైదానం అభివృద్ధి ప్రణాళికను సమీక్షించారు. ఇందులో వాలీబాల్ కోర్టు, ఇతర క్రీడా సదుపాయాలు, ల్యాండ్ స్కేపింగ్, మొక్కల పెంపకం వంటి అంశాలు ఉన్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల సహకారంతో సీసీటీవీ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనను కూడా పరిశీలించారు. ప్రతిపాదిత అభివృద్ధి పనులపై సకాలంలో తదుపరి చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

కొత్త ప్రేమనగర్‌లో ఘనంగా దుర్గామాత అన్నదాన కార్యక్రమం

ప్రేమనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానకార్యక్రమానికి రామకృష్ణ అన్న, వారి కుటుంబ సభ్యులు అన్నదాన స్పాన్సర్లుగా వ్యవహరించి తమ వంతు సహకారం అందించారు



కుత్బుల్లాపూర్ అక్టోబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి) : నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కొత్త ప్రేమనగర్‌లో దుర్గామాత అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రేమనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ అన్నదానకార్యక్రమానికి రామకృష్ణ అన్న, వారి కుటుంబ సభ్యులు అన్నదాన స్పాన్సర్లుగా వ్యవహరించి తమ వంతు సహకారం అందించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి సన్నిధిలోభక్తులకుఅన్నప్రసాదంఅందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ప్రేమనగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించగా, స్థానిక ప్రేమనగర్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. స్థానికుల భాగస్వామ్యంతోకార్యక్రమంవిజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా అన్నదాన స్పాన్సర్ శ్రీ రామకృష్ణ అన్న, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. నవరాత్రుల పవిత్ర సందర్భంగా దుర్గామాతకు అన్నప్రసాదాన్ని సమర్పించి, భక్తులకు అన్నదానం చేసే అవకాశం లభించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం ద్వారా మానవ సేవలో భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు. అమ్మవారి కృపతోనే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం లభిస్తుందని అన్నారు.దుర్గామాత ఆశీస్సులు తమ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. ప్రేమనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తిభావంతో పాటు సామాజిక సేవా స్ఫూర్తిని చాటిచెప్పింది. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు సేవాభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభించాలని భక్తులు ఆకాంక్షించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిరకమల్ల రెండెడ్డి

వికారాబాద్ జిల్లాలో బార్ల కేటాయింపునకు (అక్టోబర్ 16న) లాటరీ

వికారాబాద్ జిల్లా అబ్కారీ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి

లోకల్ గైడ్,వికారాబాద్, వికారాబాద్ జిల్లా బ్యూరో : వికారాబాద్ జిల్లాలోని పరిగి మరియు కొడంగల్ మున్సిపాలిటీల పరిధిలో నూతన బార్ ఉ రెస్టారెంట్ల ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా అబ్కారీ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ రెండు బార్ల లైసెన్సుల కోసం సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు. వచ్చిన దరఖాస్తుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: పరిగి మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు: 36 దరఖాస్తులు కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు: 27 దరఖాస్తులుఈ దరఖాస్తుదారులకు లాటరీ విధానం ద్వారా బార్లను కేటాయించే ప్రక్రియ అక్టోబర్ 16, 2026 నిర్వహించనున్నట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ (ఐ డి ఓ సి) సమావేశ హాలులో, జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఈ లాటరీ ప్రక్రియ జరగనుంది. దరఖాస్తుదారులు గమనించవలసిన ముఖ్యాంశాలు: దరఖాస్తుదారులందరూ అక్టోబర్ 16వ తేదీ ఉదయం 9:30 గంటల కల్లా సమావేశ హాలుకు చేరుకోవాలి. దరఖాస్తుదారులు తమ వెంట తెచ్చిన మొబైల్ ఫోన్లను హాలు బయట డిపాజిట్ చేసి లోపలికి రావాలని కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఎంట్రీ పాస్‌ను వెంట తీసుకొని రావాలి. ఈ ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే 8712658729 నెంబర్‌ను సంప్రదించాలని జిల్లా అబ్కారీ శాఖ అధికారి తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 14 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో అక్టోబర్ 15, 16 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. బుధవారం ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం-2026 అమలుపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి నోటీసుల జారీ, విచారణల పురోగతిని సమీక్షించి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కు పొందేందుకు అర్హత సాధించిన వారు నిర్ణీత నమూనా-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణలకు సంబంధించి అందిన అభ్యర్థనలు,అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో అర్హులైన పౌరులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, ఎన్నికల అధికారి రాజేశ్వర్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 14 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో జిల్లా యువజన, క్రీడల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ సంబరాలను ప్రారంభించిన అనంతరం, మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికంగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి జరుపుకునే ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను భావితరాలకు అందించేలా బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఇటువంటి వేడుకలు ప్రజల్లో ఐక్యతను, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, శిక్షణలో కలెక్టర్ రవితేజ, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా మధ్య నిషేధ శాఖ అధికారి ముకుంద రెడ్డి, శ్రీధర్ రెడ్డి, దేవేందర్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దామోదర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

13, 6వ వార్డుల్లో రూ.8 లక్షలతో భూగర్భ మురుగునీటి కాలువల పనులు ప్రారంభం

ప్రజల సహకారంతో పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తాం: మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్



లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 14: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్ తెలిపారు. పట్టణంలోని 13, 6వ వార్డుల్లో రూ.8 లక్షల నిధులతో చేపడుతున్న భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనూష, శ్రీశైలం, మహేష్, కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజి గౌడ్, ఖండే భాస్కర్, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, వరికుప్పల గణేష్ తదితరులతో కలిసి చైర్మన్ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ.. పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల సహకారంతో ఆమనగల్లు పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, అందుబాటులో ఉన్న నిధులతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణంతో మురుగునీటి పారుదల సమస్యలు తగ్గి, పరిసరాల పరిశుభ్రత మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో తిరుపతయ్య, మద్దూరి శ్రీను, పూసల వెంకటేష్, రమేష్ నాయక్, అంజి నాయక్, ఎం.డి. శెట్టి, నాగరాజు, ఎం.డి. జలాల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల స్థాయిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : వెనుకబడిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులతో పాటు, హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.బుధవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు చదవడం, రాయడం, సంఖ్యా పరమైన అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు జిల్లాలో తక్కువ పురోగతి ఉన్న 100 పాఠశాలలను గుర్తించి నెల రోజుల్లో ఆ పాఠశాలల్లో కనీసం 70 శాతం లక్ష్యాలు సాధించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతోపాటు ,హోంవర్క్ ఇచ్చినప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలని, అప్పటికీ విద్యార్థిలో పురోగతి రాకుంటే మరో పద్ధతిలో పాఠాలు బోధించాలన్నారు. 2 నుండి 5,5 నుండి 9 తరగతి చదివే విద్యార్థులకు దసరా పండుగ తర్వాత నవంబర్ 1లోగా ఈ 70 శాతం లక్ష్యాలు సాధించేలా దృష్టి సారించాలన్నారు. ఉన్నత తరగతుల విద్యార్థులకు పాఠశాల ముగిసిన అనంతరం గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరును పెంపొందింపజేయాలని, పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి నెలకొల్పాలని, దసరా, సంక్రాంతి తదితర పండగ సెలవుల తర్వాత వెంటనే పిల్లలు పాఠశాలకు వచ్చేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి వారిని ఆకర్షించాలని, ఇందుకుగాను ఉపాధ్యాయులు వినూత్నంగా ఆలోచించాలని అన్నారు .ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల కాలంలో పాఠశాలలు, హాస్టల్లలో డ్రగ్స్ బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పాన్ షాపులు, కిరాణా షాపులు, వైన్ షాప్ లు లేకుండా చూడాలని, ఎక్కడైనా ఉంటే వెంటనే స్థానిక తహసిల్దార్, పోలీసు అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు.ఇలాంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, దసరా సెలవుల తర్వాత జిల్లా నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు .అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ కనెక్షన్, లైట్లు, ఫ్యాన్లు నూటికి నూరు శాతం ఉండాలని, ఎక్కడైనా వీటి కొరత ఉన్నట్లయితే జాబితా ఇవ్వాలని, ఈ విషయంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, టి ఇ ఐ డబ్ల్యూ సి శాఖల అధికారుల పాత్ర ఎంతో ఉందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజా ప్రతినిధులుకూడా ముందుకు వస్తున్నందున వారి సహకారం తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టాలని ఎంఈఓలను ఆదేశించారు. టాయిలెట్లు లేని పాఠశాలల వివరాలను వెంటనే డి ఈ ఓ కు సమర్పించాలన్నారు.ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా నవంబర్ ,డిసెంబర్ లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, గతంలో తాగునీటికి సమస్యలు వచ్చిన పాఠశాలల విషయాన్ని స్థానిక ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని, అలాంటి పాఠశాలలను గుర్తించి ముందే తెలియజేస్తే ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేస్తామని, పాఠశాల పారిశుధ్య సిబ్బందికి వేతన బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, రాబోయే నాలుగో నెలలు వారితో మిషన్ భగీరథ నీటి సరఫరా, మరియు పారిశుధ్య కార్యక్రమాలకు వినియోగించుకోవాలన్నారు. తాగునీటి విషయమై మే -2027 చివరి వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి హాస్టల్లు, పాఠశాలల హెడ్మాస్టర్ లతో సమీక్ష నిర్వహించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఎక్కడైనా ప్రహరీ లేకుంటే వివిజి రాంజీ కింద ప్రహల ను నిర్మించుకోవాలని, ఇందుకు ప్రహరీలు లేని పాఠశాలల జాబితా ఇవ్వాలని, ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న అన్ని పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ తో పాటు ,ఖాన్ అకాడమీ తరగతులు కచ్చితంగా నిర్వహించాలన్నారు .ఎక్కడ లేని విధంగా జిల్లాలో పాఠశాల విద్యార్థులకు ఆధార్ కార్డులు ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని 8,9,10 తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించి వారి ద్వారా దరఖాస్తులు చేయించాలని, తాసిల్దార్ ద్వారా తక్షణమే ఆధార్ లు కార్డులు ఇచ్చేలా చూస్తామన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల సివిల్ పనులు, డ్రాప్ బాక్స్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, ఎంఈఓ లు, ఆర్ సి ఓ లు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

రీసర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం గడువులోగా పూర్తి చేయాలి...

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

సర్వే నిర్వహించే తేదీ, సమయాన్ని రైతులకు ముందుగానే తెలియజేయాలి

రీసర్వే సమయంలో రైతులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలి

లచ్చగూడెం రెవెన్యూ గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, అక్టోబర్- 14,లోకల్ గైడ్ , : జిల్లాలో చేపడుతున్న రీసర్వే పనులను ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం లచ్చగూడెం రెవెన్యూ గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే పనులను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రీసర్వే ప్రక్రియ పురోగతిని సమీక్షించి, సర్వే పనులు సక్రమంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రీసర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో సంబంధిత భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ, రికార్డుల ప్రకారం సర్వే పనులు చేపట్టాలని తెలిపారు. రీసర్వే నిర్వహించే తేదీ, సమయం గురించి సంబంధిత రైతులకు ముందుగానే సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని, తద్వారా భూముల హద్దులు, ఇతర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.రైతులకు ముందస్తు సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని, సర్వే ప్రక్రియలో రైతుల భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని సూచించారు. రీసర్వేకు సంబంధించిన పనులను సమన్వయంతో నిర్వహిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.రీసర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత కాలపరిమితిలో సర్వే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట చింతకాని మండల తహసీల్దార్ కరుణశ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి రైతులకు సాగునీటి ఊరట!

రెండు భారీ మోటార్ల ద్వారా నీటి విడుదల ప్రారంభం

ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వ తక్షణ చర్యలు

మరో 15 నుంచి 20 రోజులపాటు నీరు అందితే పంటలకు ప్రయోజనం: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 14: తీవ్ర వర్షాభావ పరిస్థితులతో సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగానికి ఊరట లభించింది. సాగునీటి కొరత కారణంగా ఎండిపోయే ప్రమాదంలో ఉన్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవతో రెండు భారీ మోటార్లను ప్రారంభించి ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదలకు శ్రీకారం చుట్టారు. దీంతో కల్వకుర్తి ఆయకట్టు పరిధిలోని రైతుల్లో ఆశలు చిగురించాయి. రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వం చర్యలువర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి నీటి విడుదలకు చర్యలు తీసుకుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.



రైతాంగాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని పేర్కొన్నారు. కర్ణాటక నుంచి నీటిని రప్పించడంతోపాటు సాంకేతిక సమస్యలు తలెత్తకుండా రెండు భారీ మోటార్లను ప్రారంభించి నీటిని విడుదల చేయించేందుకు కృషి చేశారని వివరించారు. సాగునీరు అందక పంటలు దెబ్బతింటున్న సమయంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సకాలంలో స్పందించడం అభినందనీయమని అన్నారు.మరో 15 నుంచి 20 రోజులు నీరందితే పంటలకు మేలుకల్వకుర్తి ఆయకట్టు పరిధిలోని వరి తదితర పంటలు ప్రస్తుతం కీలక దశలో ఉన్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సమయంలో పంటలకు తగినంత నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని వివరించారు. మరో 15 నుంచి 20 రోజులపాటు నిరంతరాయంగా సాగునీరు అందిస్తే పంటలు చేతికి వచ్చే అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు మోటార్ల ద్వారా నీటి విడుదల ప్రారంభం కావడం ఆయకట్టు రైతులకు శుభవార్త అని పేర్కొన్నారు. పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు నీటి సరఫరా సక్రమంగా కొనసాగించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. రైతాంగానికి అవసరమైన సమయంలో సాగునీరు అందించడం ద్వారా వారి కష్టాలను కొంతవరకు తగ్గించవచ్చని అన్నారు.పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే రైతులకు సాగునీటి భద్రత కల్పించడంతో పాటు వ్యవసాయ రంగానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మోటార్ల నిర్వహణకు నిరంతర విద్యుత్‌పై దృష్టి సాగునీటి విడుదలలో అంతరాయం కలగకుండా మోటార్ల నిర్వహణకు అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు నిర్ణీత సమయంలో నీరు అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. పంటలు చేతికి వచ్చేజ వరకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులునీటి విడుదల కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్, సూపరింటెండింగ్ ఇంజినీర్‌తోపాటు ఇతర ఇంజినీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన చర్యలు ఫలవంతం కావాలని, పంటలు సురక్షితంగా చేతికి రావాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన గుర్రం కేశవులు

ఆమనగల్లు లో సబ్ ట్రెజరీ, ఎస్‌టీవో, ఇతర డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి



ఆమనగల్లులో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి ఆమనగల్లు నాలుగు మండలాలకు ప్రధాన కూడలిగా ఉండటంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ముఖ్యమైన కేంద్రంగా ఉందని గుర్రం కేశవులు తెలిపారు. వివిధ ప్రభుత్వ పనుల నిమిత్తం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు పరిపాలనా సేవలు మరింత చేరువ చేసేందుకు ఆమనగల్లు మండల కేంద్రంలో సబ్ ట్రెజరీ కార్యాలయం, ఎస్‌టీవో కార్యాలయంతోపాటు ఇతర డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు.ఆమనగల్లు ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు గుర్రం కేశవులు తెలిపారు. ఆయా కార్యాలయాలు అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల మండలాల ప్రజలకు ప్రభుత్వ సేవలు పొందడంలో సౌలభ్యం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\